
ఆంధ్రజ్యోతి
****
ANDHRAJYOTHY



నల్లగొండ
5
శనివారం 1 ఫిబ్రవరి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442
యాదాద్రి : 1800 425 7106
సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 72

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.144	230	260
సూర్యాపేట	రూ.130	200	230
నల్లగొండ	రూ.130	200	230

ఉష్ణోగ్రత గరిష్ఠం 30.5 । కనిష్ఠం 19.4

కేంద్ర బడ్జెట్‌పైనే.. ఆశలు

- మూసీ ప్రాజెక్టు, త్రిపుల్‌ఆర్‌కు నిధులొస్తాయనే నమ్మకం
- కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు మోక్షం దక్కేనా..?

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌పై ఉమ్మడి జిల్లా వాసులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కేంద్రం సహకరిస్తుందని, అందుకనుగుణంగా తాజా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఆశిస్తున్నారు. ప్రధానంగా రైల్వే, జాతీయరహదారుల ప్రాజెక్టులకు దండిగా నిధులొస్తాయని అంచనా వేస్తున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి లోక్‌సభ ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తోన్న కుందూరు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సైతం కీలకమైన ప్రాజెక్టులు, పనులకు నిధులకోసం కేంద్రానికి ఇప్పటికే ప్రతిపాదనలివ్వగా నిధులొస్తాయనే ఆశాభావంతో ఉన్నట్లు తెలిపారు.

(ఆంధ్రజ్యోతిప్రతినిధి-నల్లగొండ)

ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ప్రత్యేకించి భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో విస్తరించి, కాలుష్యకారకంగా మారిన మూసీనదిని ప్రక్షాళన చేసే ప్రాజెక్టుకు కేంద్రం ఆర్థికంగా మద్దతునివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి నివేదించింది. నమామి గంగ తరహాలో ఈ పథకానికి కేంద్రం నిధులిస్తే ఉమ్మడి జిల్లాలో ఏడు నియోజకవర్గాలను ప్రభావితం చేసే మూసీ నది ప్రక్షాళన జరగడంతో మూసీ పరివాహకం పచ్చదనం సంతరించుకోనుంది.

నిధుల వరద వస్తుందనే అంచనా..

ఈ బడ్జెట్‌లో కీలకమైన జాతీయ రహదారులకు నిధులు కేటాయిస్తారని భావిస్తున్నారు. ఇప్పటికే లైన్ అలైన్‌మెంట్లు ఖరారైన రీజనల్ రింగ్‌రోడ్డుకు రూ.7104కోట్ల నిధులు ఇప్పటికే కేంద్రం మంజూరు చేయడంతో ఈ బడ్జెట్‌లో కేటాయింపులుంటాయని భావిస్తున్నారు. అదేవిధంగా మరో కీలక ప్రాజెక్టు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు లేన్లుగా విస్తరించే పనులకు సైతం ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయింపులుంటాయని చెబుతున్నారు. పలు ఇతర జాతీయ రహదారుల పెండింగ్ పనులకు ఈ బడ్జెట్‌లో నిధులు ఇస్తారని అంచనాతో ఉన్నారు.



కీలక రైల్వే ప్రాజెక్టులపై ఆశలు

హైదరాబాద్-విజయవాడ నడుమ ప్రయాణ సమయం తగ్గించేందుకు ర్యాపిడ్ రైల్‌ని ప్రవేశపెట్టే కీలక ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశముంది. అదేవిధంగా

మిగతా 6వ పేజీలో..



కేంద్రమంత్రి నిర్మల సీతారామన్

పథకాలు, ప్రాజెక్టులకు నిధులిస్తారని ఆశిస్తున్నాం



నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించిన పలు పథకాలకు, ప్రాజెక్టులకు నిధులివ్వాలని కేంద్రమంత్రులకు ఇప్పటికే ప్రతిపాదనలు అందజేశాం. ఈ బడ్జెట్‌లో ఆ మేరకు నిధులిస్తారని ఆశిస్తున్నాం. చెన్నై, కృష్ణపట్నం, వైజాగ్ పోర్టులకు అనుసంధానమవడంతోపాటు, ఈ నియోజకవర్గంలో పరిశ్రమలు విస్తరించి ఉండడంతో ఈ నియోజకవర్గ పరిధిలో డ్రైపోర్టు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాం. నల్లగొండలో 200 పడకల ఈఎస్‌ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలనికోరాం. దామరచర్ల వద్ద రైల్వేస్టేషన్‌ని పునరుద్ధరించి రైళ్లు ఆపేలా చూడాలని సూచించాం. నాగార్జునసాగర్‌ను స్వదేశీదర్శన్ 2.0 కింద ఎంపిక చేసి రూ.100కోట్ల నిధులకు ప్రతిపాదనలు పంపాం. వాటికి అంగీకారం వస్తుందని భావిస్తున్నాం. జాతీయ ఆరోగ్యమిషన్ పథకం కింద నల్లగొండలో 400 పడకల ఆసుపత్రితోపాటు, దేవరకొండ, మిర్యాలగూడలలో వంద పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని కోరాం. జాతీయరహదారులు, రైల్వేలేన్లతోపాటు కేంద్రీయ, నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు విన్నవించాం. వీటన్నింటికీ నిధులు, వస్తాయనే ఆశాభావంతో ఉన్నాం.

కుందూరు రఘువీర్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ

మూసీ ప్రాజెక్టు, త్రిపుల్‌ఆర్‌కు కేటాయింపులు ఉంటాయని భావిస్తున్నాం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో వ్యయప్రయాసలతో చేపట్టిన మూసీ ప్రక్షాళన ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో కేంద్రం నిధులిస్తుందని భావిస్తున్నాం. ఇప్పటికే నిధులు మంజూరు చేసిన రీజనల్ రింగురోడ్డుకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులుంటాయి. అదేవిధంగా భువనగిరి-రాయిగిరి-జనగామ పుష్‌పుల్ రైలు మరిన్ని ట్రిప్పులు తిరిగేందుకు మేం చేసిన విజ్ఞప్తులను కేంద్రం ఆమోదిస్తుందని భావిస్తున్నాం. వీటితోపాటు జాతీయ రహదారులున్న చౌటుప్పల్, చిట్యాల, భువనగిరిలలో సబ్‌వేలు, ఫ్లైవర్‌బ్రిడ్జిలకు నిధులిస్తారని ఆశిస్తున్నాం. ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద రాష్ట్రానికి ఇళ్లు మంజూరు చేయాలని కోరాం. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మేంచేసిన ప్రతిపాదనలకు సానుకూలంగా నిధులిస్తారని ఆశిస్తున్నాం.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎంపీ



ఎంఎంటీఎస్‌కు నిధుల గ్రహణం

- యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ బహుదూరం ● ఏడేళ్లుగా నిరీక్షిస్తున్న భక్తులు

ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి రైల్వేస్టేషన్ వరకు ఎంఎంటీఎస్ (హైదరాబాద్ మల్టీ మోడల్ ట్రాన్స్ పోర్టు సిస్టం) సేవల కల్పనలో తీవ్ర జాప్యమవుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తుండడంతో, ఏడేళ్లుగా ఈ పనులు ముందుకు సాగడంలేదు. దీంతో యాదగిరీశుడి భక్తులకు ఎంఎంటీఎస్ బహుదూరంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఈసారి ఎంఎంటీఎస్ సేవల పొడిగింపు కోసం నిధులు మంజూరు చేస్తుందన్న ఆశాభావంతో భక్తులు, స్థానికులు ఉన్నారు.

(ఆంధ్రజ్యోతి-యాదాద్రి)

దేశంలోనే అద్భుతమైన ఆలయంగా.. అంతర్జాతీయ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం కొత్తరూపు దిద్దుకుంది. దేశంలోని నారసింహ క్షేత్రాల్లో అత్యంత ప్రాశస్త్యమైన దివ్యక్షేత్రం సందర్శనకు దేశ, విదేశాలనుంచి నిత్యం పెద్ద సంఖ్యలో యాత్రీకులు వస్తుంటారు. హైదరాబాద్ నగరానికి ప్రపంచ, దేశ నలుమూలల నుంచి విమాన, రైల్వే, రోడ్డు ప్రయాణానికి మెరుగైన సౌకర్యాలున్నాయి. అయితే హైదరాబాద్ నగరానికి కేవలం 50 కి.మీ ల దూరంలోనే గల తిరుమల తిరుపతి స్థాయిలో అభివృద్ధి చెందుతున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మాత్రం ప్రజారవాణా సదుపాయాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే దాదాపు రూ.1200కోట్ల అంచనా వ్యయంతో.. దేశంలోనే అద్భుతమైన మానవ నిర్మాణమైన రాతి శిలా కట్టడంగా ఖ్యాతినొందిన యాదగిరిగుట్ట వరకు మెరుగైన ప్రయాణ సదుపాయాలు అభివృద్ధి చేయడానికి ఎంఎంటీఎస్ ఏర్పాటు చేయాలని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించింది.



రాయిగిరిలోని యాదాద్రి రైల్వేస్టేషన్


2015-16లో కేంద్రం సానుకూలత

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2015-16లో కేంద్ర రైల్వేశాఖకు ప్రతిపాదనలు చేయడంతో కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. రాష్ట్ర ప్రభుత్వంతో జాయింట్ వెంచర్‌గా చేపట్టడానికి కేంద్ర అధికారవర్గాలు నిర్ణయించాయి. నిర్మాణ వ్యయంలో రెండు వంతులు రాష్ట్ర ప్రభుత్వం, ఒక వంతు కేంద్రం భరించే ప్రాతిపదికన 2016-17 ఆర్థిక సంవత్సరంలో యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ మార్గం మంజూరుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సర్వే, ఇతర అంచనా వ్యయాలను రూపొందించడానికి రూ.20కోట్లు కేంద్రం మంజూరు చేసింది. ఈమేరకు ఎంఎంటీఎస్ రెండోదశ పనులు పర్యవేక్షిస్తున్న రైల్వే వికాస్ నిగమ్ టెండర్లు కూడా పిలిచింది. ఇందుకోసం 2016-17లో రూ.330కోట్లతో ప్రతిపాదనలు సిద్ధంచేసింది. రెండోదశ విస్తరణ సమగ్ర అంచనా వ్యయానికి అప్పటి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఎంఎంటీఎస్ విస్తరణకయ్యే ఖర్చులో మూడింట రెండో వంతు వ్యయం భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే గత రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో విస్తరణ పనులను రైల్వేశాఖ పెండింగ్‌లో పెట్టింది. ఈ ప్రాజెక్టు పనులు మొత్తం కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని ఇటీవల కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రకటించారు. అయితే ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో పనులు ముందుకు సాగడంలేదు.

కేంద్ర మంత్రి ప్రకటనతో కదలిక

ఘట్‌కేసర్ నుంచి రాయిగిరి (యాదాద్రి) రైల్వేస్టేషన్ వరకు ఎంఎంటీఎస్ సేవలను పొడిగిస్తామని, ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తయిందని 2024 అక్టోబరులో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చర్లపల్లిలో నూతనంగా

మిగతా 6వ పేజీలో..



యాంత్రీకరణకు చేయూత

- సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యంత్రాలు, పరికరాలు
- ఆరేళ్ల విరామం తర్వాత ప్రభుత్వ పథకం పునరుద్ధరణ



వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వం చేయూతనివ్వనుంది. రైతులకు వ్యవసాయ యంత్రాలు, పరికరాలను 50 శాతం సబ్సిడీపై ఇచ్చేందుకు నిర్ణయించింది. ఇందకు సంబంధించిన పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఆరేళ్ల క్రితం నిలిచిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం తిరిగి మొదలు కానుంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-మోత్కూరు)

7

ధూప, దీప నైవేద్యం భారం

- అప్పులతో నెట్టుకొస్తున్న అర్చకులు
- భారంగా 765ఆలయాల నిర్వహణ



చారిత్రక ప్రాధాన్యం, దశాబ్దాల చరిత్ర కలిగిన దేవాలయాలకు పూర్వ వైభవం కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ధూప, దీప, నైవేద్య (డీడీఎన్) పథకం ప్రవేశపెట్టింది. నిత్య దేవుడి కోవెలలో జరిపే దీపం, నైవేద్యం సమర్పించే కైంకర్యాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే గౌరవ వేతనం సరైన సమయంలో అందక నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు కలుగుతున్నాయి.

(ఆంధ్రజ్యోతి-భువనగిరి అర్బన్)

12

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

● కలెక్టర్ ఇలా త్రిపాఠి



కేతేపల్లిలో వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

కేతేపల్లి, జనవరి 31(ఆంధ్రజ్యోతి): విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ఇలాత్రిపాఠి అన్నారు. మండలంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం కేతేపల్లిలో విస్తృతంగా ఆకస్మిక తనిఖీ చేశారు. ఉదయం 11.30 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో ప్రారంభించిన తనిఖీలు మధ్యాహ్నం 3గంటల వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆమె పీహెచ్‌సీ, అంగన్‌వాడీ కేంద్రం, జడ్పీ ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను తనిఖీ చేశారు. పీహెచ్‌సీ తనిఖీ సందర్భంగా ఆసుపత్రిలో మూలకు పడిన ఆపరేషన్ థియేటర్, ఆసుపత్రి సిబ్బంది హాజరు, ఫైలేరియా, కుష్టు వ్యాధిగ్రస్తులు, గర్భిణులు, బాలింతలు, మందుల నిల్వలు, ఇన్‌పేషెంట్, అవుట్ పేషెంట్ తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె ఆసుపత్రి వైద్యులు కొండ్ర అర్చన, దివ్యతో మాట్లాడుతూ ఆసుపత్రికి రోజువారీగా వచ్చే రోగులు, వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.

సీరియస్ కేసులనే రెఫర్ చేయాలి

సీరియస్ కేసులు, ఇతర సమస్యాత్మక కేసులను మాత్రమే ఏరియా ఆసుపత్రి, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రెఫర్ చేయాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. గర్భిణులు, బాలింతలు పాలకూర, బెల్లం వంటి పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సమస్యలను వైద్యాధికారి అర్చన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో సోలార్ వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే ఆసుపత్రికి వచ్చే దారిని బాగుచేయించాల్సిందిగా అక్కడే ఉన్న ఎంపీడీవోకు సూచించారు. అనంతరం స్థానికంగా ఉన్న అంగన్‌వాడి కేంద్రానికి వెళ్లి అక్కడి చిన్నారులకు చాక్లెట్‌లు పంపిణీ చేశారు. ఆ తర్వాత స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అదే పాఠశాలలోని ఓ తరగతి గదికి వెళ్ళిన కలెక్టర్ వారిని వివిధ ప్రశ్నలు అడిగి వారి పఠనాసక్తి, విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. అక్కడ నుం చి మండలంలోని చెరుకుపల్లి గ్రామ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి వెళ్లి వంట గదిని, వంట సరుకులు, వంటలను పరిశీలించారు. పాఠశాల విద్యార్థినిలకు అందుతున్న సౌకర్యాలపై పాఠశాల ప్రత్యేక అధికారి వసంతను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థినిలు కోతుల బెడదతో పడుతున్న ఇబ్బందులు, మిషన్ భగీరథ నీరు అందకపోవడం, డ్రైనేజీ సమస్యలను ఈ సందర్భంగా పాఠశాల ఎస్‌వో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా కోతుల నివారణకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే మిషన్ భగీరథ నీటి నిల్వకు సంపు ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించి ఇవ్వాలని ఎంపీడీవో బి.శీరనివాసరావును ఆదేశించారు. అనంతరం 9వ తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ కాసేపు ఉపాధ్యాయురాలిగా వ్యవహరించి బాలికలకు విద్యాబుద్ధులు చెప్పారు. కలెక్టర్ వెంట కేతేపల్లి తహసీల్దార్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, డీటీ సత్తార్, కస్తూర్బా గాంధీ విద్యాలయ ఎస్‌వో వసంత, కేతేపల్లి జడ్పీ హెచ్‌ఎం నర్సిరెడ్డి ఉన్నారు.

మంచినీటి ఎద్దడి నివారణపై చర్యలు తీసుకోవాలి

మర్రిగూడ: వేసవి కాలం ప్రారంభమవుతున్నందున అధికారులు సమన్వయంతో గ్రామంలో ఉన్న సాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శుక్రవారం మర్రిగూడ ఎంపీడీవో సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కలిసి మిషన్ భగీరథ నీరు ఇంటింటికి సరఫరా అవుతుందా లేదా అనేది ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలన్నారు. కాన్ఫరెన్స్‌లో ఎంపీడీవో మున్నయ్య, ఎంపీవో రవి కుమార్ పాల్గొన్నారు.

మెరుగైన విద్యనందించాలి



12

జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల సెయింట్ ఆల్ఫోన్సెస్ పాఠశాల వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల్లో కపోతాలు ఎగుర వేస్తున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

వారం రోజుల్లోనే గ్రామాన్ని ఖాళీ చేయాలి



గ్రామస్థులతో మాట్లాడుతున్న అధికారి

మర్రిగూడ, (ఆంధ్రజ్యోతి): డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మండలంలోని చర్లగూడ రిజర్వాయర్‌లో పనుల నిమిత్తం ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం బాధితులు వారం రోజుల్లోనే గ్రామం ఖాళీ చేసి వెళ్లాలని ఇరిగేషన్ అధికారులు సూచించడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టుకు అతి సమీపంలో ఉన్నటువంటి నర్సిరెడ్డిగూడెం ముంపునకు గురవుతున్నందున ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి బాధితులకు పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పించేందుకు సర్వే చేయడం జరిగింది. బాధితులైన వారికి ఆర్ అండ్ఆర్ ప్యాకేజీ, భూనష్టపరిహారం అందించడం జరిగిందన్నారు. పునరావాసం కోసం 289మంది బాధితులుగా గుర్తించి చింతపల్లి మండలంలోని సాయిబాబా ఆలయం వెనుకాల 250మంది బాధితులకు మాత్రమే ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారని, మిగతా 39మంది అర్హులైన వారికి ఇంటి స్థలానికి సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేయలేదని, మాకు పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించకుండా అధికారు లు గ్రామం నుంచి వెళ్లిపోవాలంటూ చెప్పుతున్నారని, మాకు పునరావాసం కల్పించేంత వరకు గ్రామాన్ని వదిలిపెట్టేది లేదని బాధితులు వెల్లడిస్తున్నారు.

బాధ్యతగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలి

● ఎస్పీ శరత్ చంద్ర పవార్



పదోన్నతులు పొందిన వారికి అభినందనలు తెలుపుతున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ క్రైం, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : పదోన్నతి పొందిన వారు క్రమ శిక్షణతోపాటు బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న 10 మంది హెడ్ కానిస్టేబుళ్ల నుంచి ఏఎస్‌ఐలుగా పదోన్నతి పొందిన వారికి స్టార్‌లకు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని బాధితులకు సరైన న్యాయం అందించే విధంగా పని చేయాలన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, పోలీస్ శాఖ గౌరవాన్ని పెంపొందించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. హెచ్‌సీ నుంచి ఏఎస్‌ఐలుగా పదోన్నతి పొందిన వారిలో సురేందర్‌రెడ్డి, బి.సోమయ్య, కె.శ్రీనివాస్‌రెడ్డి, బొల్లెద్దు వెంకటయ్య, ఐ.రమేష్‌కుమార్, పి.వెంకటేశ్వర్లు, కె.చంద్రమౌళి, ఎస్.వెంకటనారాయణ, కె.గురునాథం ఉన్నారు. కార్యక్ర మంలో పోలీస్ సంఘం అధ్యక్షుడు జయరాజు, సిబ్బంది ఉన్నారు. అనంతరం ఎస్‌ఐగా పని చేస్తూ పదవీ విరమణ పొందుతున్న ఎస్‌ఐ వెంకటయ్యను ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం తన కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో 41 ఏళ్ల పాటు సేవలందించడం అభినందనీయమన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో శేష జీవితాన్ని కుటుంబంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది ఉన్నారు.

జాతరకు ముస్తాబవుతున్న చెర్వుగట్టు

(ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. ఈ నెల 2 నుంచి 9 వరకు ఉత్సవాలు జరగనున్నాయి. ప్రతీ ఏటా మాఘశుద్ధ సప్తమి మొదలుకొని త్రయోదశి వరకు వారం రోజుల పాటు స్వామివారి ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తారు. ప్రతీ రోజూ పెద్దసంఖ్యలో వచ్చే భక్తుల కోసం దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర నేపథ్యంలో చెర్వుగట్టుపైన ఉన్న ప్రధానాలయాలతో పాటు ఉపాలయాలను గుట్ట కింద ఉన్న పార్వతీదేవీ ఆలయానికి రంగులద్దే పనులు కొనసాగుతున్నాయి. విద్యుద్దీపాలతో ప్రధానాలయ విమాన గోపురాలు, రాజగోపురాలను అలంకరించారు. ఘాట్‌రోడ్ ప్రవేశ ద్వారం వద్ద ఇప్పటికే ఆర్చిని ఏర్పాటుచేశారు. నల్లగొండ పట్టణంతో పాటు నార్కట్‌పల్లి మండలకేంద్రంలోని నల్లగొండ క్రాస్ రోడ్డు సమీపంలో భక్తులను ఉత్సవాలకు ఆహ్వానిస్తూ దేవస్థానం ఆధ్వర్యంలో భారీ ఆర్చిని ఏర్పాటుచేశారు. నల్లగొండలో ఈ నెల 2న నగరోత్సవంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే చెర్వుగట్టులో జాతర సందడి నెలకొంది. దుకాణాల ఏర్పాటు, భక్తుల కావల్సిన మౌలిక సదుపాయాల కల్పనలో లోటుపాట్లు లేకుండా ఇప్పటికే పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లపై క్షేత్ర స్థాయి పరిశీలన చేసి ఓ ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు.




గుట్టపైకి వెళ్లేదారి ఏర్పాటు చేసిన ఆర్చీ, పార్వతీదేవి ఆలయానికి రంగులు వేస్తున్న కార్మికులు


భక్తుల క్యూలైన్ కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక గ్రిల్స్

చెర్వుగట్టు హుండీ కానుకలు రూ.30,26,960

నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం హుండీ కానుకలను లెక్కించారు. 48 రోజులకు సంబంధించి భక్తులు కానుకల రూపంలో సమర్పించిన ఆదాయం రూ.30,26,960లు లభించినట్లు ఈవో సిరికొండ నవీన్‌కుమార్ తెలిపారు. గుట్టపైన స్వామివారి ప్రధానాలయంతో పాటు ఉపాలయాల వద్ద ఉన్న హుండీలను తెరిచి కానుకలను లెక్కించగా రూ.26,53,960లు, గుట్ట కింద పార్వతీ అమ్మవారి ఆలయం వద్ద ఉన్న హుండీల కానుకలు రూ.3,73,000లు కలిపి రూ.30,26,960 లభించినట్లు తెలిపారు. అదేవిధంగా నిత్యాన్నదానం హుండీలో రూ.29,740లు లభించాయని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బీ సుమతి, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి, ఇతర సిబ్బంది, నందిగామకు చెందిన శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

రథసప్తమి తిథిన కల్యాణం ప్రత్యేకత



రథసప్తమి రోజున పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి కల్యాణం జరగడం ఈ క్షేత్ర ప్రత్యేకత. వాస్తవంగా ఎక్కడైనా కార్తీకమాసంలో లేదా శివరాత్రి రోజున శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తుంటారు. కానీ ఒక్క చెర్వుగట్టు క్షేత్రంలోనే రథసప్తమి రోజున కల్యాణం నిర్వహించడానికి ఓ పురాతన చరిత్ర ఉంది. పరశురాముడు ప్రతిష్ఠించిన ఆఖరి శివలింగం చెర్వుగట్టుదే. అయితే శివలింగ ప్రతిష్ఠాపన తిథి రథసప్తమి ఘడియల్లో జరిగిందని పూర్వీకులు నమ్మి అదే రోజున స్వామివారి కల్యాణాన్ని అనాదిగా నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇలా రథసప్తమి రోజు కల్యాణం ఇక్కడే ప్రత్యేకం.

పోతులపాటి రామలింగేశ్వర శర్మ ప్రధానార్చకుడు, చెర్వుగట్టు దేవస్థానం

పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నాం



ఉత్సవాలకు భక్తులను ఆకట్టుకునేలా ఈ నెల 2న నల్లగొండలో నగరోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నాం. సామాన్య భక్తులు, వీఐపీలు ఎవరైనా ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాం. అన్నిశాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ వెళ్తున్నాం. ప్రధానంగా పారిశుధ్యం, నీటివసతిపై ప్రత్యేక దృష్టి సారించాం. విశేషదినాల్లో పెద్ద వాహనాలను గుట్టపైకి పరిమితంగానే వాహనాలనే అనుమతిస్తాం. కల్యాణ మండపం, తలంబ్రాల సమయంలో భక్తుల తోపులాటలు జరుగకుండా చూడాలని పోలీసులకు సూచించాం. జాతరకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని కోరుతున్నా.

సిరికొండ నవీన్ కుమార్, ఈవో. చెర్వుగట్టు దేవస్థానం

పంచమి వేడుకలకు సిద్ధం

● అవంతీపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు

● ఎల్లుండి అక్షరాభ్యాస కార్యక్రమాలు, ఎల్లుండి స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ రూరల్)



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ సమీపంలోని అవంతీపురం గుట్టపై కొలువైన శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి, సరస్వతీదేవి ఆలయాలు పంచమి వేడుకలకు సిద్ధమవుతున్నాయి. ఈ నెల 3వ తేదీన వసంతపంచమిని పురస్కరించుకుని ఆలయ వార్షిక శాంతి కల్యాణమహోత్సవంతో పాటు సరస్వతీదేవి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పచ్చని వాతావరణంలో ఉల్లాసాన్ని కలిగించేలా ఉన్న ఆలయాలు భక్తులను అలరిస్తుంటాయి. 1981లో మాఘశుద్ధ పంచమినాడు తిరుమల తిరుపతి దేవస్థాన వేదపండితుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠా మహోత్సవం చేసిన నాటి నుంచి ప్రతీ ఏడాది వార్షిక శాంతి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయ నిర్మాణానికి భక్తులు తమవంతుగా సంపూర్ణ సహాయసహకారాలు అందిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ఘాట్‌రోడ్లు, వసతిగృహాలు నిర్మించారు. నాటి నుంచి నేటి వరకు నిర్వహిస్తున్న కల్యాణ వేడుకలను తిలకించేందుకు సమీప గ్రామాలు, పరిసర ప్రాంతాలతో పాటు వివిధ జిల్లాల నుంచి భక్తులు కల్యాణానికి తరలివస్తుంటారు.



ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు

ఇదిలా ఉండగా అక్షరాభ్యాసం, వేంకటేశ్వరుని కల్యాణవేడుకలకు ఆలయాలు సిద్ధం చేశారు. దినదినాభివృద్ధి చెందుతున్న పట్టణంతో పాటు నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన వేంకటేశ్వరస్వామి కోర్కెలు నెరవేరుస్తుండటంతో ప్రతీ శనివారం పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. 2న ప్రభాతసేవ, గోసేవ, బిందె తీర్థం, పంచామృతాభిషేకం, ప్రభోది, నివేదిన, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం, తలంబ్రాలు స్వీకరణ, 3న విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, విశేషస్నపన, నిత్యహోమం, ఆలయ బలిహరణ, ఎదుర్కొళ్లు, నిత్యహోమం, స్వామి, అమ్మవారి వారి కల్యాణోత్సవం, 4న విష్వక్సేనపూజ, మంత్రపుష్పం, ఆలయ బలిహరణ, చక్రస్నానం నిర్వహించనున్నారు.

అక్షరాభ్యాసానికి నిలయం

జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య మహాసంస్థాన దక్షిణామ్నాయ శ్రీశృంగేరి శారదాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కల్యాణ వేడుకలతో పాటు సరస్వతీదేవి ఆలయం అక్షరభ్యాసానికి నిలయంగా మారింది. రాష్ట్రంలో రెండో బాసరగా పేరుగాంచిన అవంతీపురంలోని సరస్వతీదేవి ఆలయంలో శ్రీపంచమి, వసంతపంచమి రోజున చిన్నారులకు అక్షరభ్యాసాలు చేయించేందుకుఱ పెద్దసంఖ్యలో వస్తుంటారు. తెలుగురాష్ట్రాల నుంచి ఇక్కడ అక్షరాభ్యాసం కోసం వస్తుంటారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

భువనగిరి టౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రం భువనగిరిలో గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఇన్‌స్పెక్టర్ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్‌కు చెందిన మహ్మద్ నన్నే సాబ్(33)కు భార్యతో తలెత్తిన విభేదాలతో కొంతకాలం క్రితం ఇంటిని వీడి వలిగొండ మండలం సంగె గ్రామంలోని ఓ రైతు వద్ద కూలీ పనులు చేస్తూ అక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో ఇంటికి వెళ్తానని రైతుతో చెప్పి గురువారం ఉదయం గ్రామం నుంచి వెళ్లాడు. కానీ అతను చౌటుప్పల్‌కు వెళ్లకపోవడంతో అతడి బంధువులు, రైతు ఆందోళనతో రాత్రి వరకు వెతికారు. అయితే భువనగిరి బైపాస్ రోడ్డుపై ఫ్లైఓవర్ వద్ద గురువారం అర్ధరాత్రి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని కారు ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో 108 వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి వద్ద లభించిన ఫోన్ ఆధారంగా చౌటుప్పల్‌లోని అతడి సోదరికి పోలీసులు సమాచారమిచ్చారు. నన్నేసాబ్ సోదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ కే సురేష్‌కుమార్ తెలిపారు.

లారీలు ఢీకొని డ్రైవర్‌కు గాయాలు


ప్రమాదంలో దెబ్బతిన్న లారీ, రోడ్డుపై పడ్డ ఇసుకను శుభ్రం చేస్తున్న పోలీసులు

ఆలేరు రూరల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : ఇసుక లారీ మరో లారీని ఢీకొన్న సంఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో జరిగింది. భూపాలపల్లి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఇసుక లారీ ఆలేరు సమీపంలోకి రాగానే ముందున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముందున్న లారీ డ్రైవర్ పవన్‌కు గాయాలయ్యాయి. తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో భూపాలపల్లి-హైదరాబాద్ జాతీయరహదారిపై పెద్దసంఖ్యలో వాహనాలు నిలిచాయి. మరో ప్రమాదం జరుగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఇండికేటర్ లైట్లను ఏర్పాటు చేసి వాహనాలను తరలించారు. అనంతరం ఎక్స్‌కవేటర్ సాయంతో లారీని తొలగించి రోడ్డును పోలీసులు శుభ్రపరిచారు. డ్రైవర్ పవన్‌ను చికిత్స కోసం ఆలేరు ఆసుపత్రికి తరలించారు. తక్షణ సహాయక చర్యలు చేసిన హెడ్‌కానిస్టేబుల్స్ జహంగీర్, శ్రీనివాస్, కానిస్టేబుల్స్ ప్రసాద్, సైదులును పలు వాహన యజమానులతో పాటు ఎస్ఐ, స్థానికులు అభినందించారు.

బావిలో జారిపడ్డ నక్క

చౌటుప్పల్ రూరల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి చౌటుప్పల్ మండలం రెడ్డిబావి గ్రామశివారులోని నీళ్లు లేని బావిలో అడవి నక్క జారి పడింది. పంతంగి శివారు శనగల గుట్ట అటవీ ప్రాంతం నుంచి అడవి నక్క వచ్చి బావిలో పడిపోయినట్లు స్థానికులు గుర్తించారు. రైతులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీశాఖ అధికారులు అందుబాటులో లేకపోవడంతో నక్క రాత్రి వరకు బావిలోనే ఉంది. స్థానికులు నక్కకు ఆహారం అందించారు. నక్క రాత్రి వరకు ఆరోగ్యంగానే ఉంది.


బావిలో పడిన నక్క

ఎస్సీ వర్గీకరణ పోరాటం ధర్మమైనది

భువనగిరి గంజ్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటం ధర్మమైనదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. శుక్రవారం యాదాద్రిభువనగిరి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన లక్ష డప్పులు-వేల గొంతులు సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలని చూస్తున్న వారిని మనసులో పెట్టుకుంటామని, వారికి రాజకీయ భవిష్యత్ లేకుండా చేస్తామని హెచ్చరించారు. వర్గీకరణతో 59కులాలు బాగుంటాయని అందరూ సానుకూలంగా మద్దతు ఇస్తుండగా, మాలలు మాత్రమే అనుకూలంగా లేరన్నారు. 1998లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు అనుకూలంగా వ్యవహరించాడన్నారు. 2004లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో పెడితే ఎమ్మెల్యేలు అంగీకరించారన్నారు. దేశంలో అన్నిరాష్ట్రాల్లో కంటే ముందే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణను అమలుచేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాట తప్పుతున్నారన్నారు.కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు 119 మంది ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు వర్గీకరణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిందన్నారు. టీడీపీ హయాంలో వర్గీకరణను అమలుచేయడంతో 22వేలమంది మాదిగలకు ఉద్యోగాలు లభించాయన్నారు. ప్రపంచంలో ఎక్కడా జరగని సాంస్కృతిక ప్రదర్శన ఈ నెల 7న హైదారాబాద్‌లో జరుగనుందన్నారు. అంబేడ్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా బాబుజగ్జీవన్‌రాం చౌరస్తా వరకు చేరుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, జిల్లా ఐక్యవేదిక అధ్యక్షుడు బట్టు రాంచంద్రయ్య, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, మాజీమునిసిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, నాగారం అంజయ్య, సందెల శ్రీనివాస్, సురుపంగ శివలింగం, మంద శంకర్, మీసాల గణేష్, గందమల్ల మనోజ్, బోయ లింగస్వామి, జేరిపోతుల కరుణాకర్, రవివర్ధన్, రమేష్ కోటి పాల్గొన్నారు.


సూర్యాపేటలో డప్పు మోగిస్తున్న మంద కృష్ణమాదిగ

హైదరాబాద్‌లో మాదిగల సునామీ

సూర్యాపేట టౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : ఇంటికో డప్పుతో ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌కు మాదిగలంతా కలిసి వస్తున్నారని, లక్ష డప్పులు-వేల గొంతుకల సునామీలో కాంగ్రెస్ కొట్టుకుపోవడం ఖాయమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన లక్ష డప్పులు- వేల గొంతుకల మహా ప్రదర్శన సన్నాహక సదస్సులో ఆయన మాట్లాడారు. మాదిగల న్యాయమైన కోరిక వర్గీకరణపై సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఈ నెల 7వ తేదీలోపు నిర్ణయం వెల్లడించాలన్నారు. లేదంటే మాదిగల ఆగ్రహానికి గురికాకతప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాదిగలు యుద్ధం ప్రకటించారని సరైన నిర్ణయం కాంగ్రెస్ చేతుల్లోనే ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు యాతాకుల రాజయ్యమాదిగ, చింత వినయ్‌బాబుమాదిగ, చింతలపాటి చినశ్రీరాములుమాదిగ, ఏపూరిసోమన్న, వల్థాస్ సౌమ్య జానీ, నాయకులు పాల్గొన్నారు.

ఎంఎంటీఎస్‌కు నిధుల గ్రహణం

(5వ పేజీ తరువాయి)

నిర్మించిన టెర్మినల్ పర్యటనలో వెల్లడించారు. యాదాద్రితోపాటు కొమరవెల్లి మల్లన్న ఆలయానికి సమీపంలో నూతన రైల్వేస్టేషన్ నిర్మాణం జరుగుతుందన్నారు. రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ పూర్తయిన తర్వాత యాదాద్రికి, కొమురవెల్లికి ప్రత్యేక రైళ్లు నడుస్తాయని వెల్లడించారు. ప్రస్తుతం మౌలాలి నుంచి ఘట్‌కేసర్ వరకు ఎంఎంటీఎస్ సేవలు ఉండగా, అక్కడి నుంచి యాదాద్రికి కొత్తగా మూడోలైన్ వేయాల్సి ఉంది. భక్తుల సౌకర్యార్థం ఘట్‌కేసర్-రాయిగిరి వరకు ఎంఎంటీఎస్ సర్వీస్ సేవలను విస్తరించాలని కోరుతూ ఈ ప్రాంత ప్రజాప్రతినిధులంతా కూడా కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వాటా లేకుండానే ఎంఎంటీఎస్ సేవలను విస్తరిస్తామని 2023లో నిర్ణయం తీసుకుంది. భూసేకరణకు నోటిఫికేషన్ జారీచేసింది. ఈ బడ్జెట్‌లో నిధులు మంజూరు చేస్తే పనులు చేపట్టనున్నారు.

నిధులు కేటాయిస్తే మార్గం సుగమం

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకునేందుకు భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. స్వామివారి దర్శనకోసం దేశ, విదేశాలతోపాటు చుట్టుపక్కనున్న రాష్ట్రాల ప్రజలు నిత్యం పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి ఖాజీపేట్ వైపు ఇప్పటి వరకు రెండులేన్ల రైలు మార్గం మాత్రమే ఉంది. ఇటునుంచి ఉత్తర భారతదేశంతోపాటు విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం వైపు వెళ్లే రైళ్లతో స్టేషన్లు కిటకిటలాడుతుంటాయి. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి భక్తులను దృష్టిలో పెట్టుకుని ఎంఎంటీఎస్ సేవలను విస్తరించేందుకు కేంద్ర రైల్వేశాఖ సన్నాహాలు చేస్తోంది. ఘట్‌కేసర్-రాయిగిరి వరకు ఎంఎంటీఎస్ మూడో రైల్వేలైన్ నిర్మాణంపై గత ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ పనులకు నిధులు కేటాయించిన పక్షంలో మార్గం సుగమం కానుంది. దక్షిణ మధ్య రైల్వే అధికారులు రూపొందించిన ప్రతిపాదనల ప్రకారం మొత్తం 33 కిలో మీటర్లకు దాదాపుగా 60 ఎకరాల భూమిని సేకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రైల్వే లైన్ ఏర్పాటు చేయాలంటే భూసేకరణ ప్రధానం. ఘట్‌కేసర్ నుంచి రాయిగిరి వరకు భూసేకరణ చేపట్టేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో రైల్వేలైన్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామం నుంచి ప్రారంభమవుతోంది. బీబీనగర్, భువనగిరి మండలాల పరిధిలోని పలు గ్రామాల గుండా రైల్వే మార్గం ఏర్పాటు కానుంది.

తగ్గనున్న ప్రయాణ, రవాణా భారం

స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతిరోజు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ పుణ్యక్షేత్రానికి నగరం నుంచి పెద్దసంఖ్యలో భక్తులు వెళ్లారన్నది అంచనా. ప్రస్తుతం రోడ్డు మార్గంలోనే భక్తులు పుణ్యక్షేత్రానికి వెళ్తున్నారు. నగరంలో విపరీతమైన ట్రాఫిక్ సమస్య కారణంగా గంటన్నరకు పైగానే హైదరాబాద్ నగరం దాటేందుకు సమయం పడుతుంది. నగరం దాటిన తర్వాత మరో రెండుగంటలు... మొత్తంగా నాలుగైదు గంటలు ప్రయాణానికే సరిపోతుంది. ఇక బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో అధిక మొత్తం చార్జీలు వసూలు చేస్తున్నారు. దాంతో సమయం ఎక్కువపడుతోంది. ఈసేవలు విస్తరించడంతో భక్తులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. రవాణా భారంతోపాటు దూరం కూడా తగ్గనుంది. ప్రస్తుతం మౌలాలి నుంచి ఘట్‌కేసర్ వరకు 21 కిలోమీటర్లు మేర కొత్తగా రెండు ఎంఎంటీఎస్ లైన్లు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఘట్‌కేసర్ నుంచి మరో 33 కిలోమీటర్ల మేర కొత్తలైన్ వేస్తే హైదరాబాద్ నగరం నుంచి కేవలం రూ.20 టిక్కెట్‌తో... గంటలోపే యాదాద్రికి చేరుకునే అవకాశం ఉంది.

కేంద్ర బడ్జెట్‌పైనే ఆశలు

(5వ పేజీ తరువాయి)

కోదాడ-నేరేడుచర్ల-దేవరకొండ-జడ్చర్ల-రాయచూర్ మార్గంలో రైల్వే లేన్, డోర్నకల్-సూర్యాపేట-మిర్యాలగూడ-దేవరకొండ-అచ్చంపేట-గద్వాల రైల్వే లేన్లను మంజూరుచేయాలని జిల్లావాసులు కోరుతున్నారు. బీబీనగర్- నడికుడి రైల్వేలైన్‌ని డబ్లింగ్‌కు నిధులతోపాటు విష్ణుపురం-మోటమర్రి నడుమ కూడా డబ్లింగ్ చేపట్టేందుకు నిధులిస్తారని భావిస్తున్నారు. విష్ణుపురం-మోటమర్రి మార్గంలో ప్యాసింజర్ రైలును ప్రవేశపెట్టాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు. భువనగిరి స్టేషన్ ఆధునీకీకరణతోపాటు పద్మావతి ఎక్స్‌ప్రెస్‌కు స్టాప్ ఇవ్వాలని కోరుతున్నారు. ఘట్‌కేసర్ నుంచి రాయిగిరి వరకు ఎంఎంటీఎస్ విస్తరణకు ఈబడ్జెట్‌లో గ్రీన్‌సిగ్నల్ ఇస్తారని అంచనావేస్తున్నారు.

నూతన జిల్లాల్లో కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు

ఉమ్మడి జిల్లాలో నూతనంగా ఏర్పాటైన సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కేంద్రీయ, నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలనే డిమాండ్‌కు ఈ ఏడాది మోక్షం కలుగుతుందని భావిస్తున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటికే ప్రతిపాదనలు వెళ్లినప్పటికీ కేంద్రం ఏ మేరకు కేటాయింపులు చేస్తుందనే అంశం నేడు తేలనుంది.

భూతగాదాల నేపథ్యంలో యువకుడిపై కత్తితో దాడి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : భూ తగాదా విషయంలో కక్షపెంచుకున్న నలుగురు వ్యక్తులు ఓ యువకుడిపై కత్తితో దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో జరిగింది. ఎస్ఐ సైదిరెడ్డి, బాధిత యువకుడు తెలిపిన విరాలిలా ఉన్నాయి. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన మంద శేఖర్, మంద మహేష్‌లకు వంశపారంపర్యంగా సిద్ధించిన భూమిని అదేగ్రామానికి చెందిన అల్లం మహేష్ కుటుంబసభ్యులు గత 30ఏళ్ల క్రితం కొనుగోలుచేశాడు. అయితే గతంలో తమ తాత విక్రయించిన భూమిని తమకు ఇచ్చేయాలని అల్లం మహేష్ కుటుంబసభ్యులపై మంద శేఖర్, మహేష్ కుటుంబసభ్యులు ఘర్షణకు దిగారు. అయితే పొలం కొనుగోలుకు సంబంధించిన లింకుడాక్యుమెంట్ల ఆధారాలతో అల్లం మహేష్ కుటుంబీకులు గ్రామపెద్దలను ఆశ్రయించి పంచాయితీ నిర్వహించారు. వీర్లపాలెంలోని స్థిరాస్తులను విక్రయించి అక్కడ నుంచి మిర్యాలగూడ పట్టణానికి వలసవెళ్లి స్థిరపడ్డ మంద శేఖర్, మహేష్‌లు నిత్యం తమ తాత విక్రయించిన భూమి కోసం ఘర్షణ పడుతున్నారు. దీంతో భూకొనుగోలుదారుడైన అల్లం మహేష్ గ్రామ పెద్దమనుషుల సమక్షంలో చూపిన ఆధారాల మేరకు అతడికి అనుకూలంగా తీర్పునిచ్చారు.


చికిత్స పొందుతున్న యువకుడు మహేష్

తమ తాత 30 ఏళ్ల క్రితం విక్రయించిన ధరకే భూమిని తమకు విక్రయించాలని మంద సోదరులు అల్లం మహేష్ కుటుంబంపై దాడికి పాల్పడగా బాధిత కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. సదరు కేసుపై ప్రస్తుతం కోర్టు విచారణ జరుగుతోంది. అల్లం మహేష్ సొంత పనిమీద శుక్రవారం వీర్లపాలెం గ్రామం నుంచి మిర్యాలగూడకువచ్చి స్వగ్రామానికి వెళ్లేందుకు స్థానిక కోర్టు ఎదురుగా నిలిచి ఉన్నాడు. దీనిని గమనించిన మంద శేఖర్, మహేష్ సోదరులు మరో ఇద్దరు స్నేహితులతో కలిసి కత్తితో దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనలో బాధితుడు అల్లం మహేష్‌కు మెడభాగంలో గాయాలయ్యాయి. రక్తస్రావం అవుతుండగానే దుండగుల నుంచి తప్పించుకునేందుకు ఎదురుగా ఉన్న కోర్టు ఆవరణలోకి బాధితుడు పరారయ్యాడు. రక్తమోడుతున్న అతడిని గమనించిన స్థానికులు పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స కోసం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించి అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం బాధిత యువకుడు అల్లం మహేష్‌ను ఓ ప్రైవేటు ఆస్పత్రికి కుటుంబీకులు తరలించారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. కాగా నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

10 క్వింటాళ్ల ఎండుమిర్చి దగ్ధం

గుర్రంపోడు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : ఆరుగాలం శ్రమించి పండించిన ఎండుమిర్చి పంటను కోసి కుప్పగా పోయగా ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి కాలిబూడిదైంది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని కాల్వపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. బాధిత రైతు బాతుక మల్లేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జయపాల్‌రెడ్డి అనే రైతు వద్ద బాతుక మల్లేష్ మూడెకరాలు కౌలుకు తీసుకొని మిర్చి సాగు చేశాడు. ఈ నెల ఆ పంటను కోసి కుప్పగాపోశాడు. కోసిన కుప్పపై ప్లాస్టిక్ కవర్‌వేశాడు. ప్రమాదవశాత్తు ఆ కుప్ప నుంచి శుక్రవారం మధ్యాహ్నం మంటలు వ్యాపించడంతో గమనించిన పక్కరైతు జహంగీర్ ఫోన్‌చేసి మల్లేష్‌కు సమాచారం అందించాడు. మల్లేష్ అక్కడికి చేరుకొని వ్యాపించిన మంటలను ఆర్పివేశాడు. అప్పటికే సుమారు 10 క్వింటాళ్ల ఎండుమిర్చి పూర్తిగా దగ్ధమైంది. దీని విలువ సుమారు రూ.2లక్షల వరకు ఉంటుందని బాధితుడు మల్లేష్ తెలిపాడు. ఈ విషయమై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.

సమాధుల కూల్చివేతపై ఫిర్యాదులు

భువనగిరి టౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి పట్టణం తాతానగర్‌లోని శ్మశానవాటిక స్థలంపై వివాదం కొనసాగుతూనే ఉంది. ఇటీవలే సమాధులను కూల్చివేయగా తాజాగా మరిన్ని సమాధులను కూల్చివేశారు. దీంతో పూజ అంజనేయులు తదితరులు శుక్రవారం సమాధుల కూల్చివేతపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు, శ్మశానవాటిక స్థలాన్ని కాపాడాలంటూ రెవెన్యూ, మునిసిపల్ అధికారులకు ఫిర్యాదులు చేశారు.

పెంపు యోచన సరికాదు

రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు పెంచే యోచనను విరమించుకోవాలని పలువురు కోరారు. ఉన్నత విద్యాశాఖ పరిధిలోని యూజీసీ వేతన స్కేల్ పొందుతున్న అధ్యాపకులకు వర్తించేలా విడుదల చేసిన జీవో 3పై పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

● సూర్యాపేటటౌన్, (ఆంధ్రజ్యోతి)

జీవో 3ను రద్దు చేయాలి



60 ఏళ్ల నుంచి 65 ఏళ్లకు వయస్సు పెంచుతూ విడుదల చేసిన జీవో -3తో యూనివర్సిటీ అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయస్సు పెంచడం సరికాదు. రాష్ట్ర వ్యాప్తంగా 11 యూనివర్సిటీల్లో సుమారు 2000 అధ్యాపక పోస్టులను భర్తీ చేయకుండా వివిధ యూనివర్సిటీల్లో పనిచేస్తున్న సీనియర్ అధ్యాపకులను వినియోగించుకునే పేరుతో ఉద్యోగ విరమణ వయస్సు పెంచడం దారుణం

● అనంతుల మధు తెలంగాణ యువజన సంఘం నాయకుడు.

నిరుద్యోగులకు అన్యాయం



జీవో -3తో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులకు అన్యాయం చేయడం సరికాదు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుంది. అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయస్సు మూలంగా నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టడమే. అన్ని ప్రభుత్వ శాఖల్లో వయోపరిమితి పెంచాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన మానుకోవాలి. ప్రభుత్వం తెచ్చిన జీవోను విరమించుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం. వయో పరిమితి పెంచాలంటూ ప్రభుత్వ ఆలోచన దేనికి సంకేతమో తెలియడం లేదు. ఇప్పటికే ఉద్యోగుల వయోపరిమితి పెంచడం ద్వారా కొంతమంది ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వయోపరిమితి పెంపు ఆలోచన విరమించుకోవాలి.

● బాషపంగు సునీల్, నిరుద్యోగి

ఆలోచన మానుకోవాలి



అధ్యాపకులకు ఉద్యోగ విరమణ వయస్సు పెంచే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి. అదేవిధంగా ఉపాధ్యాయుల వయస్సు పరిమితి పెంచేలా ఆలోచన చేస్తే వెనక్కి తీసుకోవాలి. ఇప్పటికే ఉద్యోగులు వయో భారంతో కొంత ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత నిర్ణయంపై పునరాలోచించాలి.

● లింగయ్య, డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు.

నిరుద్యోగుల అవకాశాలకు అడ్డుకట్ట



ప్రభుత్వ శాఖలన్నిటిలోనూ వయో పరిమితి పెంచాలనే ప్రభుత్వ ఆలోచన నిరుద్యోగులకు శాపంగా మారింది. జీవో 3తో ఉపయోగం కన్నా నష్టం అధికంగా ఉంది. జీవో3తో అధ్యాపకుల ఉద్యోగ విరమణ 60నుంచి 65కు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో విరమించుకోకుంటే ఉద్యమిస్తాం. జీవో -3తో అధ్యాపకుల అనుభవాన్ని ఉపయోగించుకోవాలనే సాకుతో కావాలనే నిరుద్యోగులను మరింతగా ఇబ్బందులకు గురి చేసే ప్రణాళిక కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతోంది. ఇప్పటికే ఉద్యోగుల వయోపరిమితి పెరగడం మూలంగా కొంతమంది ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు.

● అవుల నాగరాజు, సూర్యాపేట.

నేటినుంచి 'పది' విద్యార్థులకు స్నాక్స్



ఆత్మకూరు(ఎం)లో విద్యార్థులకు అరటిపండ్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

కనగల్, ఆత్మకూరు(ఎం): జనవరి 31, (ఆంధ్రజ్యోతి): వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నేటినుంచి స్నాక్స్ అందించనుంది. ఉదయం, సాయంత్రం వారికి ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. స్పెషల్ క్లాసులకు హాజరవుతున్న విద్యార్థుల ప్రిపరేషన్ మెరుగుపడే అవకాశముందని కనగల్ ఎంఈవో పద్మ తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని యాదాద్రిభువనగిరి జిల్లా మండల విద్యాధికారి కె.మహదేవరెడ్డి తెలిపారు. మండలంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలతో పాటు ఆరు ఉన్నత పాఠశాలలు కలిపి 196 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నట్లు చెప్పారు. ప్రతిరోజూ సాయంత్రం రూ.15 విలువైన రోజుకో రకమైన అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని హైస్కూల్లో ఇప్పటికే దాతల సహకారంతో విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నట్లు చెప్పారు.

వ్యవసాయ యాంత్రీకరణకు చేయూత

● సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యంత్రాలు, పరికరాలు ● ఆరేళ్ల విరామం తర్వాత పథకం పునరుద్ధరణ ● సన్న, చిన్నకారు రైతుల్లో ఆనందం



మోత్కూరు, జనవరి 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీపికబురు చెప్పింది. ఆరేళ్ల క్రితం నిలిచిన వ్యవసాయ యాంత్రీకరణను పునఃరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది. రైతులకు వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు 50శాతం సబ్సిడీపై ఇవ్వనుంది. అందుకు వ్యవసాయ యంత్రాల డీలర్లు, పరికరాలు తయారీదారుల నుంచి టెండర్లు ఆహ్వానించింది. టెండర్లలో పాల్గొనే కంపెనీ యజమానులు, డీలర్లకు అవగాహన కల్పించేందుకు జనవరి 30న వ్యవసాయ శాఖ కమిషనరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరిలో టెండర్లు, ఒప్పందం పూర్తిచేసి, మార్చి 15వ తేదీ లోపు రైతులకు యంత్రాలు, పరికరాలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. ఈ పథకంతో రైతులకు ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులకు మేలు చేకూరనుంది.

వ్యవసాయ యాంత్రీకరణలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం

వ్యవసాయ యాంత్రీకరణకు కేంద్రప్రభుత్వం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం సమకూర్చుతున్నట్లు చెబుతున్నారు. ఈ ఏడాది(2024-25) వ్యవసాయ యాంత్రీకరణకు రూ.50కోట్లు కేటాయించినట్లు చెబుతున్నారు. మార్చి 15వ తేదీ లోగా రైతులకు యంత్రాలు, పరికరాలు అందించి యూ సీలు (యుటిలైజేషన్ సర్టిఫికెట్లు కేంద్రానికి సమర్పించి, వచ్చే ఏడాదిలో మరిన్ని ఎక్కువ నిధులు అడగాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని చెబుతున్నారు. మార్చిలోగా యాంత్రీకరణకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు వినియోగించుకోకుంటే తిరిగి వెళ్తాయని డీలర్ల సమావేశంలో అధికారులు వెల్లడించినట్లు సమాచారం.

రైతుల్లో ఆనందం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018నుంచి యంత్రలక్ష్మీ పథకాన్ని నిలిపి వేయగా, సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తాజాగా వ్యవసాయ యాంత్రీక రణను పునఃరుద్ధరిస్తున్నట్లు ప్రకటించడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవు తోంది. రోజురోజుకు శ్రమశక్తి తగ్గి కూలీల కొరత రైతులను వేధిస్తోంది. 12 ఏళ్ల క్రితంతో పోల్చితే యంత్రాల వినియోగం బాగా పెరిగింది. యంత్రాలు, పనిముట్ల ధరలూ బాగానే పెరిగాయి. యంత్రాల వినియోగంతో రైతులకు శ్రమ తగ్గడంతో పాటు, తక్కువ సమయంలో పని పూర్తవు తున్నది. బహిరంగ మార్కెట్లో ట్రాక్టర్ ధర(కంపెనీ బట్టి) రూ.ఏడు లక్షల నుంచి రూ.8లక్షలు ఉంది. రోటవేటర్ రూ.1.50లక్షలు, కల్టివేటర్ సుమారు రూ.28 వేలు, కేజ్ వీల్స్(ఆఫ్ వీల్స్), రూ.19 వేలు, ఫ్లౌ రూ.38వేలు, పవర్ స్ప్రేయర్ రూ.15 వేలు ఉంటుంది. రైతులు అంత డబ్బు పెట్టి కొనలేకపోతున్నారు. యంత్రాలు, పరికరాలు అద్దెకు తెచ్చుకుని రైతులు పనులు చేసుకుంటున్నారు. ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై యంత్రాలు, పనిముట్లు ఇస్తే సగం ధరకు వస్తున్నందున కొనుక్కొని వినియోగించుకోగలుగుతామని రైతులు పేర్కొంటున్నారు.

ఉమ్మడి జిల్లాకు రూ.3కోట్ల విలువైన పరికరాలు

ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా యాంత్రీకరణకు రూ.50 కోట్లు కేటాయించడంతో జిల్లాకో రూ. కోటి చొప్పున ఉమ్మడి నల్లగొండ జిల్లాకు రూ.మూడు కోట్లు, జిల్లా మంత్రులు చొరవ తీసుకుంటే రూ.3.50కోట్ల విలువ కలిగిన యంత్రాలు, పరికరాలు వస్తాయంటున్నారు. ట్రాక్టర్లు ఇస్తే నిధుల ఎక్కువగా వాటికే వెళుతాయని నియోజకవర్గానికి ఒక ట్రాక్టర్ చొప్పున ఇచ్చి, మిగితా పరికరాలు ఇవ్వాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

2018లో నిలిచిన సబ్సిడీ పథకం



గతంలో కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో యాం త్రీకరణను ప్రోత్స హించేందుకు, పూర్తి ధర చెల్లించి కొనలేని రైతులను ఆదుకోవడానికి 50శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, పవర్ స్ప్రేయర్లు, చేతి పంపులు, ఇతర వ్యవసాయ పనిముట్లు ఇచ్చేవి. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కేవలం ట్రాక్టర్లు మాత్రమే 50 శాతం సబ్సి డీపై ఇచ్చింది. అవి కూడా అప్పటి అధికార పార్టీ వారికే దక్కాయన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. 2018లో రెండోసారి అధికారంలోకి వచ్చాక ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై ఇవ్వకుండా పూర్తిగా నిలిపి వేశారు. తగినంత ఆర్థిక స్థోమత లేని రైతులు పూర్తి డబ్బు చెల్లించి కొనలేకపోయారు.

రైతులకు ఉపయోగంగా ఉంటుంది



గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 నుంచి యంత్రాలు, వ్యవసాయ పరికరాలపై సబ్సిడీ ఎత్తేయడంతో పేద, మధ్య తరగతి రైతులు పూర్తి ధర చెల్లించి కొనలేక ఇబ్బంది పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాంత్రీకరణ పథకాన్ని పునఃరుద్ధరించడం మంచి నిర్ణయం. రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇవ్వాలని నిర్ణయించిన యూనిట్లు తక్కువగా ఉన్నాయి. యూనిట్ల సంఖ్య పెంచాలి.

● బద్దం స్వామిరెడ్డి, రైతు, మోత్కూరు.

పెరగనున్న యంత్రాల వినియోగం

కూలీల కొరత కారణంగా వ్యవసాయ రంగంలో యంత్రాల వినియోగం పెరుగుతోంది. మొదట్లో రైతులు పంటలపై చేతి పంపుతో క్రిమి సంహారక మందులు పిచికారీ చేసేవారు. ఆ తర్వాత పవర్ స్ప్రేయర్లతో పిచి కారీ చేస్తున్నారు. ఇప్పుడు డ్రోన్లు వాడుతున్నారు. వరి కోత యంత్రాలతో వరి కోసిన తర్వాత గడ్డి కూలీలతో ఎదిరించి తీసుకెళ్లి గడ్డివాము వేసేవారు. ఇప్పుడు కట్టలు కట్టే యంత్రాలో గడ్డి కట్టలు కట్టిస్తున్నారు. బండ్ ఫోర్మర్లతో పొలం గట్లు వేస్తున్నారు. ఇలా సాంకేతిక పరిజ్ఞానం పెరగడ ంతో రైతులు శ్రమ, ఖర్చు తగ్గించుకోవడానికి ఆధునిక యంత్రాలను ఎక్కువగా వాడుతున్నారు. కాని యంత్రాలు, పరికరాలు రేట్లు అధి కంగా ఉండడంతో పూర్తి ధర రైతులు పూర్తి ధర చెల్లించి కొనలేక పోతున్నారు. ప్రభుత్వం ట్రాక్టర్లు, డ్రోన్లతో పాటు 20రకాల సాగు పరికరాలు సబ్సిడీపై ఇవ్వాలని నిర్ణయించింది. అందుకు ట్రాక్టర్లు, పనిముట్ల తయారీ కంపె నీలతో రేట్లు, సరఫరా ఒప్పందం కుదుర్చుకోవడానికి టెండర్లు పిలి చింది. టెండర్లు వేయడానికి ఫిబ్రవరి 7వ తేదీ వరకు గడువు ఇచ్చింది. వాటి తయారుదారులు, డీలర్లతో జనవరి 30న హైదరాబాద్‌లోని వ్యవసాయ కమిషనరేట్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి టెండర్లు వేసే



విషయంలో అవగాహన కల్పిం చారు. రేటు నిర్ణయించాక మార్చి 15వ తేదీ లోపు యంత్రాలు, పరికరాలు రైతులు అందించాల్సి ఉంటుందని అధికారులు వారికి చెప్పినట్లు సమాచారం. ట్రాక్టర్లు, డ్రోన్లతో పాటు కల్టివేటర్, ఫ్లవ్, రోట వేటర్లు, గడ్డికట్టే యంత్రాలు, భూమిపై గడ్డిని తొలగించే బుష్‌కట్టర్లు, పొలం గట్లు వేసే బండ్ ఫోర్మర్లు, పవర్ వీడర్స్, మొక్కజొన్న గింజలు తీసే యంత్రాలు, పవర్ టిల్లర్లు, పవర్ స్ప్రేయర్లు, పంపుసెట్లను 50 శాతం సబ్సిడీపై ఇవ్వనున్నారు.

ఎంపీటీసీ స్థానాల్లో మార్పులు, చేర్పులు

● పంచాయతీరాజ్ చట్టానికి గత అసెంబ్లీ సమావేశాల్లో సవరణలు ● స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు

మోత్కూరు, జనవరి 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టానికి గత అసెంబ్లీ సమావేశాల్లో పలు సవరణలు చేసి, ఆమోదించింది. చట్ట సవరణతో ప్రతి మండలంలో ఐదు ఎంపీటీసీ స్థానాలు ఉండాలి. ఎన్నికల సంఘం, రాష్ట్రప్రభుత్వం త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఐదు స్థానాలకన్నా తక్కువ ఎంపీటీసీ స్థానాలు ఉన్న మండలాల నుంచి ఐదు స్థానాలు ఉండేలా అధికారుల నుంచి ప్రతిపాదనలు తీసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మోత్కూరు మండలంలో ఇప్పటి వరకు నాలుగు ఎంపీటీసీ స్థానాలు మాత్రమే ఉన్నాయి. నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మో త్కూరు మండలంలో ఐదు స్థానాలు ఉండాలి. ముశిపట్ల (ముశిపట్ల, పనకబండ, రాగిబావి గ్రామాలు), దత్తప్పగూడెం (దత్తప్పగూడెం, పాలడుగు), పొడిచేడు(అనాజిపురం, పొడిచేడు), దాచారం(దాచారం, పాటిమట్ల, సదర్శాపురం) ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఇప్పుడు దాచారం స్థానాన్ని అలాగే ఉంచి, పాటిమట్ల, సద ర్శాపురం గ్రామాలను కలిపి పాటిమట్ల ఎంపీటీసీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో పెట్టామని ఎంపీడీవో డి. బాలాజీ తెలిపారు. త్వరలోనే పాటిమట్ల ఎంపీటీసీ స్థానంగా గెజిట్ కూడా వస్తుందన్నారు.

గట్టుప్పల్‌లో కలిసిన రెండు ఎంపీటీసీలు

మర్రిగూడ: నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల పరిధిలో నామాపురం, అంతంపేట గ్రామాల్లోని రెండు ఎంపీటీసీ స్థానాలను నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్ మండలంలోకి చేర్చినట్లు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో మున్నయ్య తెలిపారు. మండలంలో 11ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని, కొత్తగా ఏర్పడిన గట్టుప్పల్ మండలంలో ఈ రెండు గ్రామాలు గట్టుప్పల్‌లో చేర్చినట్లు తెలిపారు. నామాపురం ఎంపీటీసీ స్థానం పరిధిలో ఉన్న కొట్టాలను, మేటి చంద్రాపురంలో మర్రిగూడ మండలంలోని లెంకపల్లి ఎంపీటీసీ స్థానంలో కలిపినట్లు తెలిపారు. 11ఎంపీటీసీ స్థానాల్లో రెండు ఎంపీటీసీలు గట్టుప్పల్‌లో కలిపితే మర్రిగూడ మండలంలో తొమ్మిది ఎంపీటీసీ స్థానాలు ఉంటాయని తెలిపారు.

ఒక్క ఎంపీటీసీ పరిధిలోకి నాలుగు గ్రామపంచాయతీలు

మేళ్లచెర్వు: సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలంలోని హేమ్లా తండా ఎంపీటీసీ పరిధిలోకి నాలుగు గ్రామపంచాయతీలు చేరాయని ఎంపీడీవో ఖాజా అసర్గ్ అలీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని హేమ్లాతండా ఎంపీటీసీ స్థానంలో గతంలో హేమ్లా తండా, కప్పలకుంటతండాను కలిపి ఒక్క ఎంపీటీసీ స్థానం ఉండగా, ఇటీవల విడుదల చేసిన గెజిటెడ్ ప్రకారం హేమ్లాతండా నుంచి జగ్గు తండా, కప్పలకుంటతండా నుంచి దుబ్బాతండా గ్రామపంచాయతీలుగా ఏర్పడగా, నాలుగు గ్రామపంచాయతీలు కలిపి ఒకే ఎంపీటీసీ స్థానంగా పరిగణిస్తామని తెలిపారు. మేళ్లచెర్వు మండల పరిధిలో గతంలో 14గ్రామపంచాయతీలు ఉండగా, జగ్గుతండా, దుబ్బతండా నూతన గ్రామపంచాయతీలతో కలిపి వాటి సంఖ్య 16కు చేరింది. మేళ్లచెర్వు మండలంలో మొత్తం 12 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.

రైతుల ఓటీపీలు అడిగి రూ.20 లక్షలు స్వాహా

● బ్రాంచ్ పోస్టుమాస్టర్ నిర్వాకం ● పోలీసులకు, తపాలా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన రైతులు

నేరేడుగొమ్ము, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): రైతుల డబ్బులను బ్రాంచ్ పోస్టుమాస్టర్ స్వాహా చేశాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం కాచరాజుపల్లి గ్రామంలో శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ సతీష్, బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్లలోని కొత్తపుల్లారెడ్డి గ్రామానికి చెందిన రెడ్యానాయక్ మూడు నెలల నుంచి కాచరాజుపల్లి గ్రామ పోస్టుమాస్టర్‌గా పనిచేస్తున్నాడు. గత నెలలో కాచరాజుపల్లిలో పింఛన్ డబ్బులు అందజేశాడని, గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండి నమ్మకం కలిగించాడు. పత్తి రైతులు సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయించిన డబ్బులు పోస్టాఫీసు ఖాతాల్లోకి వస్తాయని రైతుల వద్ద అకౌంట్‌బుక్‌లు, పత్రాలు తీసుకున్నాడు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు, జల్సాలకు అలవాటైన బీపీఎం రెడ్యానాయక్ రైతుల ఖాతాలకు సంబంధించిన ఓటీపీలు కూడా అడిగి తెలుసుకొని వారి ఖాతాల నుంచి వారికి తెలియకుండా డబ్బులు డ్రా చేశాడు. రైతులు తమకు పత్తి విక్రయించిన డబ్బులు రావడంలేదని జనవరి 30న దేవరకొండ తపాలా కార్యాలయాన్ని సంప్రదించారు. మీ డబ్బులు బీపీఎం డ్రా చేసినట్లు ఖాతాల్లో ఉందని అధికారులు తెలిపారు. దీంతో రైతులు నేరేడుగొమ్ము పోలీసులను ఆశ్రయించగా బీపీఎం రెడ్యానాయక్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేశారు. రైతుల ఖాతాల నుంచి రూ.20లక్షలు డ్రాచేసినట్లు బీపీఎం తెలిపారు. అందులో రూ.6లక్షలు పోస్టుఖాతాకు సంబంధించిన కాగా, రూ.14 లక్షలు ఎస్‌బీఎం ఖాతాల నుంచి డ్రా చేసినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ విషయమై ఎస్‌బీఎం వెంకటేశ్వరరావును 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా బీపీఎం రెడ్యానాయక్ మూడు నెలల క్రితం తమ కార్యాలయంలో బీపీఎంగా చేరారని,

రెండు నెలలుగా అతనికి ఎలాంటి డబ్బులు పంపిణీకి ఇవ్వలేదని, వృత్తి రీత్యా నెల రోజుల నుంచి పింఛన్ల కోసం, ఇతర పంపిణీల కోసం నగదు ఇచ్చామని, ఇలాంటి సంఘటన జరిగిందని రైతులు వచ్చి చెప్పే వరకు తమకు తెలియదన్నారు. బీపీఎం రెడ్యానాయక్ కుటుంబ సభ్యులకు విషయం చెప్పి నేరేడు గొమ్ము పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయించామని ఎస్ఐ తెలిపారు.

వైభవంగా సువర్ణ పుష్పార్చన

నిత్య ఆదాయం రూ.17,34,234లు



ఆలయ వీధుల్లో తిరువీధి సేవ నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి స్వర్ణపుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆగమశాస్త్ర రీతిలో వేడుకలు నిర్వహించిన పూజారులు వేకువజామున సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపి పంచామృతాలు, వేదమంత్ర పఠ నాలతో అభిషేకం, తులసీదళాలు, కుంకుమతో అర్చించారు. ప్రాకార మండపంలో హోమం, నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాల్ అమ్మవారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు, బంగారు ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి సేవలో తీర్చిదిద్దారు. అమ్మవారి సేవను ఆలయ తిరువీధుల్లో ఊరేగించిన అర్చకులు ప్రాకార మండపంలోని అద్దాల మండపం ఊయలలో అధిష్ఠింపజేశారు. అర్చకుల వేదమంత్ర పఠనాలు, ఆస్థాన విద్వాంసులచే మంగళవాయిద్యాలు, మహిళా భక్తుల మంగళ నిరాజనాల మధ్య ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. అనుబంధ శివాలయంలో పర్వతవర్థిని రామలింగేశ్వరస్వామి వారికి నిత్య పూజలు, యాగశాలలో చండీహోమం శైవాగవ పద్ధతిలో చేపట్టారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.17,34,234ల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు. కాగా, ఈ నెల 4వ తేదీన రథసప్తమి వేడుకలు ఆలయంలో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. రథసప్తమి సందర్భంగా స్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిస్తారు.

8న జవహర్ ప్రవేశ పరీక్ష

పెద్దవూర, జనవరి 31(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా పెద్దవూర మండలంలోని చలకుర్తి జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరంలో 9, 11వ తరగతుల్లో పలు కారణాలతో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయడానికి అడ్మీషన్లు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 8వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్. నాగభూషణం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు www.navodaya.gov.in వెబ్‌సైట్‌లో అడ్మిట్‌కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అడ్మిట్‌కార్డు డౌన్‌లోడ్ సందర్భంలో సమస్యలు ఏర్పడితే సెల్: 9652845807లో సంప్రదించాలని ఆయన కోరారు.

వరిలో మొగి పురుగు బెడద

● ఆందోళన చెందుతున్న అన్నదాతలు ● దిగుబడిపై ప్రభావం ● వ్యవసాయాధికారులు సలహాలు ఇవ్వాలని వేడుకోలు



సీతారాంపురం గ్రామంలో వరి పంటకు సోకిన మొగి పురుగు తెగులు

గుండాల, జనవరి 31,(ఆంధ్రజ్యోతి): యాసంగిలో వరి సాగు చేసిన రైతులకు మొగి పురుగు బెడద ఆందోళన కలిగిస్తోంది. రైతులు వరి పంటను సాగు చేసి నెల రోజులు కావస్తున్నా పంట ఎదుగుదల లేక పోవడంతో ఏమి చేయాలో తెలియడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతుల పొలాలను పరిశీలించి సలహాలు సూచనలు ఇవ్వాల్సిన ఏఈవోలు గ్రామ సభల్లో తీరిక లేకుండా ఉండడంతో క్షేత్రస్థాయిలోకి వెళ్లి పంటలను పరిశీలించలేక పోతున్నారు. ఎన్నో ఆశలతో వరి పంటను సాగు చేసిన రైతులకు తెగులు సోకడంతో తమ బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి సాగు చేసి నెల రోజులు కావస్తున్నా తెగులు సోకడంతో పంట ఎదుగుదల లేక ఎన్నో ఆశలతో వరి పంటను సాగు చేసిన రైతులకు ఏమి చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది.

తెగులుపై సూచనలు ఇచ్చేవారేరీ?

ఏఈవోలు క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాల్సి ఉండగా వారు గత 20 రోజులుగా గ్రామ సభలు, సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించడం, రైతు భరోసా కోసం దరఖాస్తుల స్వీకరణ పనుల్లో ఉండడంతో క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పంటలను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వలేకపోతున్నారు. దీంతో రైతులు పంటలకు పురుగు మందులు పిచికారీ చేయాలంటే సలహాలు సూచనలు ఇచ్చేవారు లేక పెస్టిసైడ్ దుకాణాలకు పరుగులు తీస్తున్నారు. దీంతో వారు ఏ మందులు ఇస్తే అవి తీసుకు వచ్చి పిచికారి చేస్తున్నారు. మార్కెట్‌లో రకరకాల కంపనీలకు చెందిన మందులు అందుబాటులో ఉండడం వల్ల ఒక్కొక్కరికి ఒక్కో మందు ఇస్తున్నారు. కొందరి రైతుల పంటలకు పని చేస్తుండగా మరికొందరివి పని చేయకపోవడం వల్ల మళ్లీ మరొక రకం ఇచ్చి ఈ సారి ఈ మందు కొట్టు మంచిగా పని చేస్తుందని మరి కొన్ని మందులు అంటకడుతున్నారు. .

యాదాద్రిభువనగిరి జిల్లాలో 2.70లక్షల ఎకరాల వరి సాగు

యాదాద్రిభువనగిరి జిల్లాలోని 17 మండలాల్లో సుమారు 2.70 లక్షల ఎకరాల్లో వరి పంట సాగవుతోంది. ప్రస్తుతం వరి నాట్లు చివరి దశకు చేరుకుంటున్నాయి. గుండాల, మోత్కూరు, ఆత్మకూరు, మూడకొండూరు, అడ్డగూ డూరు, వలిగొండ, ఆలేరు తదితర మండలాల్లోని గ్రామాల్లో వరి సాగులో మొగి పురుగు ప్రభావం తీవ్రంగా ఉంది. చాలా చోట్ల రైతులు పంట మార్పు చేయకపోవడంతో పాటు పంట చేతికొచ్చాక పొలం ఆరక ముందే మళ్లీ పంటను సాగు చేస్తున్నారు. దీంతో యాసంగిలో వరి నారుమడుల దశ నుంచే రెక్కల పురుగు అధికంగా ఉంది.

వ్యవసాయ అధికారులు సలహాలు ఇవ్వాలి



వ్యవసాయ అధికారులు పంటలు సాగు చేసినప్పుడు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి సలహాలు, సూచనలు ఇవ్వాలి. వారు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు వ్యక్తులను నమ్ముకుని మందులు పిచికారీ చేస్తున్నాం. ఒక్కోసారి అవి పని చేస్తున్నాయి. ఒక్కో సారి పని చేయడం లేదు.

మచ్చ నర్సిరెడ్డి, సీతారాంపురం

రైతులు సశ్యరక్షణ చర్యలు చేపట్టాలి

రైతులు నాటు వేసిన తరువాత మొగి పురుగు నివారణ కోసం సశ్యరక్షణ చర్యలు చేపట్టాలి. నాటు వేసిన 15-20 రోజుల తర్వాత పలుచగా నీరు ఉంచి గులకలు వేయాలి. ఎకరానికి కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4జి 8కిలోలు లేదా కార్బోఫ్యూరాన్ 3జి ఎకరానికి 10కిలోలు లేదా క్లోరాంత్రనీలిప్రోలు 0.4జి ఎకరానికి 4 కిలోలు ఇసుకలో చల్లి వేయాలి.

బి. అనిల్‌కుమార్, ప్రధాన శాస్త్రవేత్త, ఏరువాక కేంద్రం, యాదాద్రిభువనగిరి జిల్లా

'ప్రజావాణి' కార్యక్రమం రద్దు

నల్లగొండటౌన్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): వరంగల్- ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈనెల 3వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడంతో పాటు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించమని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు అందజేసేందుకు జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యథావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

గట్టుప్పల్‌కు 8 ఎంపీటీసీలు కేటాయించాలి

గట్టుప్పల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): గట్టుప్పల్ మండలానికి 8 ఎంపీటీసీ స్థానాలను కేటాయించాలని సీపీఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం కోరారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో మాధవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టుప్పల్ మండలం లో ఐదు ఎంపీటీసీ స్థానాలకు గెజిట్ విడుద ల చేస్తూ నోటీస్ బోర్డుకు అతికించారని ఆ యన తెలిపారు. ఇందులో తేదీ ప్రకటించకుండా ఒకే రోజులో ఎవరికి తెలియకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకుంటున్న నిర్ణయాన్ని ఆయన వ్యతిరేకించారు.

681 ఎకరాల గుర్తింపు

- మండలంలో సాగుకు యోగ్యత లేని భూమి
- వీటన్నింటికీ గత సర్కారులో రైతుబంధు
- జాబితాలో 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఓ గుట్ట


రైతుబంధు జాబితా నుంచి అధికారులు తొలగించిన నార్కట్‌పల్లి మండలం మాండ్రలోని ఓ గుట్ట

నార్కట్‌పల్లి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): రైతు బంధుకు కాదేదీ అనర్హం అన్న చందంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గు ట్టలు... పరిశ్రమలు.. రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఎకరాకు రూ. 10 వేల చొప్పున ప్రజాధనాన్ని పప్పుబెల్లంలా పంచారు. పట్టాదారు పాస్‌పుస్తకం ఉంటే చాలన్న తీరుగా సాగుకు అవకాశమే లేని భూములనూ చేర్చి రైతు బంధు కట్టబెట్టారు. సాగుకు యోగ్యత లేని భూముల గుర్తింపు కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవల చేపట్టిన స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ అధికారులు నార్కట్‌పల్లి మండలంలో 681 ఎకరాలను గుర్తించారు. మండలంలోని 5 క్లస్టర్ల పరిధిలోని 19 రెవెన్యూ గ్రామ పంచాయతీలలోని గ్రామాల్లో వ్యవసాయ విస్తరణాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సాగుకు యోగ్యత లేని, భవిష్యత్తులో అసలు సాగుకు అవకాశమే లేని భూములను గ్రామాల వారీగా గుర్తించి ఓ జాబితా తయారు చేశారు.

జాబితాలో గుట్ట...సోలార్ ప్లాంట్.. ప్లాట్లు

వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన సర్వేతో గుర్తించిన వాటిలో సుమారు 100 విస్తీర్ణంలో ఉన్న ఓ గుట్ట 18 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటైన భూములు, మిగతా వందల ఎకరాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేసిన ప్లాట్లూ ఉండటం విస్తుపోయే విషయం. నాలా (నాన్ అగ్రికల్చరల్) కు మార్చకుండా వ్యవసాయ భూముల్లోనే చేసిన వెంచరులోని వందల సంఖ్యలో ప్లాట్లూ ఉన్నాయి. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చేందుకు నాలాకు వెళితే ప్రభుత్వానికి పన్ను చెల్లించాల్సి వస్తుందనే దురాశతో నాలాగా మార్చుకోకుండానే వెంచర్లు చేసి గజాల చొప్పున రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ప్లాట్లను విక్రయించారు. దీంతో వ్యవసాయ భూములుగానే ఉన్న వీటన్నింటికీ ఇంత కాలం రైతుబంధు వర్తించింది.

గ్రామాల వారీగా ఎకరాలు

గ్రామాల వారీగా వ్యవసాయ అధికారులు గుర్తించిన సాగుకు యోగ్యత లేని భూముల వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీ లింగోటంలో 39.30 ఎకరాలు, చౌడంపల్లిలో 12.09 ఎకరాలు, మాండ్రలో 205.38, నార్కట్‌పల్లిలో 10.23, అక్కెనపల్లిలో 21.08, అమ్మనబోలులో 40.24, అవురవాణిలో 4.12, బీ.వెల్లెంలలో 0.12, చెర్వుగట్టులో 126.03, ఎల్లారెడ్డిగూడెంలో 51.17, పోతినేనిపల్లిలో 28.11, శాపల్లిలో 33.35 ఎకరాలు, తొండ్లాయిలో 1.10 ఎకరాలను సాగుకు యోగ్యత లేనివిగా వ్యవసాయధికారులు గుర్తించారు. అత్యధికంగా మాండ్రలో 205.38 ఎకరాలను గుర్తించగా ఇక్కడ ఓ (పట్టా భూమి) గుట్టకు రైతుబంధు వర్తించింది. ఆ తదుపరి చెర్వుగట్టులో 126.03 ఎకరాలు కాగా వీటిలో 110ఎకరాల వరకు వెంచరు భూములే ఉన్నాయి. అత్యల్పంగా బ్రాహ్మణవెల్లెంలలో కేవలం 0.12 గుంటలు మాత్రమే సాగుకు యోగ్యత లేనివిగా గుర్తించి రైతుబంధు తొలగింపు జాబితాలో చేర్చారు. అయితే మిగతా కొన్ని రెవెన్యూ గ్రామాలైన చిప్పలపల్లి, నక్కలపల్లి, నబ్బిడిగూడెం, నెమ్మానిలలో మాత్రం సాగు (రైతుబంధు)కు యోగ్యత లేని భూములు లేనట్లుగా నివేదిక తయారు చేశారు.

పారదర్శకంగా సర్వే చేసి తొలగించాం



ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో సాగుకు యోగ్యత లేని భూముల గుర్తింపు సర్వేను పూర్తి పారదర్శకతతో చేశాం. క్షేత్ర స్థాయిలో సదరు రైతు బంధు లబ్ధిదారుల భూములకు రెవెన్యూ సిబ్బందితో కలిసి వెళ్లి పక్కాగా సర్వే చేశాం. ఇందులో ఎలాంటి పొరపాట్లు, పక్షపాతం లేదు. 681 ఎకరాలను సాగుకు యోగ్యత లేనివిగా గుర్తించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం.

● పి.గౌతమ్, వ్యవసాయ అధికారి, నార్కట్‌పల్లి

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

కట్టంగూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పందెనపల్లి గ్రామంలో శుక్రవారం ఆ గ్రామ ఫ్లయింగ్ ఈగల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఉట్కూరి ఏడుకొండల్ ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ సహకారంతో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, ముప్పిడి యాదయ్య, మేకల రమేష్, రేకల రాజు, గద్దపాటి నర్సింహ, యాదగిరి, శివ, సుధాకర్ ఉన్నారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

కట్టంగూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అయిటిపాముల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఆధ్వర్యంలో 150మంది విద్యార్థులకు శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బద్రి నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా ప్రతీ రోజు మధ్యాహ్నం మార్చి 14వ తేదీ వరకు విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నల్లగొండ అధ్యక్షుడు డాక్టర్ హరినాథ్, జిల్లా గవర్నర్ కేవీ ప్రసాద్, కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, కోశాధికారి మందడి శంకర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ సత్యనారాయణ, భాస్కర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలి


దీక్షకు సంఘీభావం తెలుపుతున్న మల్లం మహేష్


మునుగోడు రూరల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రధాన సమస్యలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కల్వకుంట్ల గ్రామంలో చేపట్టిన నిరవధిక దీక్ష శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామస్థులు చేస్తున్న డిమాండ్ న్యాయమైనదని అన్నారు. రెండు రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరమని అన్నారు. సమస్యలను పరిష్కరించని యెడల ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యాలయం ఎదుట ధర్నా చేయనున్నట్లు హెచ్చరించారు. అనంతరం దీక్ష చేస్తున్న డీవైఎఫ్ఐ, ప్రజా సంఘాల నాయకులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, డీవైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి, ప్రజాసంఘాల నాయకులు నారగోని నరసింహ, బొందు అంజయ్య, కట్ట మారయ్య, పగిళ్ల మదు, బొందు సుందరయ్య, పగిళ్ల అంజయ్య, పగిళ్ల యాదయ్య, డీవైఎఫ్ఐ మండల నాయకులు కట్ట ఆంజనేయులు, పగిళ్ల సాయి తేజ, బొందు నవీన్ పాల్గొన్నారు.

సమాజసేవే అభిమతం : వెంకట రాంరెడ్డి


అన్నదానం చేస్తున్న టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరాంరెడ్డి


చండూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): రాజకీయాలతో సంబంధం లేకుండా నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకటరాంరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలో టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకటరాంరెడ్డి జన్మదిన సందర్భంగా 600 మంది అభాగ్యులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజకీయాలతో సంబంధం లేకుండా నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సమాజసేవయే తన అభిమతమన్నారు. కార్యక్రమంలో నాయకులు వరకాంతం రాజేష్‌రెడ్డి, గోపిరెడ్డి, బొడ్డు సతీష్, నకిరేకంటి లింగస్వామి, పిన్నింటి నరేందర్‌రెడ్డి భూతరాజు శ్రీహరి, ఇరిగి రామకృష్ణ, పెసర్ల హరీష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పదవులు కాదు.. ప్రజా సేవే ముఖ్యం


సైదిరెడ్డి దంపతులను సన్మానిస్తున్న కేటీఆర్, జగదీష్‌రెడ్డి

రామగిరి, చండూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): పదవులు శాశ్వతం కాదని, ప్రజలకు చేసిన మంచి పనులే చరిత్రలో నిలిచిపోతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల పదవీ విరమణ చేసిన మునిసిపల్ చైర్మన్‌లందరికీ శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టి ప్రజలకు సేవా చేయాలని ఆకాంక్షించారు. నల్లగొండ, చండూరు మునిసిపల్ మాజీ చైర్మన్లు మందడి సైదిరెడ్డి, తోకల చంద్రకళవెంకన్నను ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగిఉండాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి మంజుల

కట్టంగూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): చట్టాలపై బాలికలు, మహిళలు అవగాహన కలిగి ఉండాలని న్యాయ సేవా సంస్థ చైర్మన్, సీనియర్ జడ్జి మంజుల సూర్యావర్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. న్యాయవిజ్ఞాన్ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. చట్టాలపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంఈవో అంబటి అంజయ్య, ఎంపీవో చింతమల్ల చలపతి, ఛత్రపతి, మాజీ సర్పంచ్ చెనగోని సతీష్, పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్లతో మహిళా సాధికారత

- డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి


చండూరు : పుల్లెంల గ్రామంలో స్థల పరిశీలన చేస్తున్న డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి

మర్రిగూడ, గట్టుప్పల్, చండూరురూరల్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతను పెంపొందించడం కోసమే సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఖుదాభక్ష్‌పల్లి, దామెర బీమనపల్లి, శివన్నగూడ, మర్రిగూడ గ్రామాల్లో శుక్రవారం సోలార్ పవర్‌ప్లాంట్ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ పీడీ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మహిళా సంఘాలను మెరుగుపర్చేందుకు ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని ఈ గ్రామాల్లో ఒక్కొక్క యూనిట్‌కు నాలుగు ఎకరాల భూమిని పవర్‌ప్లాంట్ అనుకూలంగా ఉండే విధంగా సేకరించనున్నట్లు తెలిపారు. అనంతరం ఖుదాభక్ష్‌పల్లి మహిళా సంఘాలతో మాట్లాడుతూ స్త్రీ నిధి ద్వారా రుణాలు తీసుకున్నటు వంటి మహిళా సంఘాల ద్వారా రికవరీ చేసి మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చే విధంగా చూడాలని అన్నారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ తారక్‌రామన్, పాండు రంగారావు, ఏపీఎం ప్రభాకర్, సీసీలు కిషన్, శ్రీశైలం, మహిళా సంఘాలు తదితరులు ఉన్నారు.

● గట్టుప్పల్ గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి మహిళా సంఘాల సభ్యులతో ప్రభుత్వ భూములను డీఆర్‌డీవో పీడీ శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట ఆర్‌ఈడీసీవో డైరెక్టర్ పాండురంగారావు, తహసీల్దార్ రాములు, ఎంపీడీవో మాధవరెడ్డి, ఏఈ ప్రవీణ్‌రెడ్డి, సర్వేయర్ జైహింద్, ఏపీఎం పుల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కె. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

● చండూరు మండలంలోని కస్తాల, పుల్లెంల గ్రామాలలోని ప్రభుత్వ భూములను డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘ బంధాల సమన్వయంతో సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట రెడ్కో జిల్లా మేనేజర్ పాండురంగారావు, మండల రెవెన్యూ అధికారులు మురళీకృష్ణ, శేఖర్, ఏపీఎం పుల్లయ్య, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇక్కడ అబ్బాయి.. ఇండోనేషియా అమ్మాయి

- పెళ్లి చేసుకున్న గుండ్రాపల్లి యువకుడు


సీమ నాగరాజు, రిజ్కి సన్‌డా సఫిట్రీ దంపతులు

చిట్యాలరూరల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ప్రేమ ఎల్లలు దాటింది. ఇతర దేశానికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. దీంతో కుటుంబ సభ్యులను ఒప్పించి ఇరువురు మూడు ముళ్ల బంధంతో ఒ క్కటయ్యారు. వివరాల్లోకి వెళితే... చిట్యాల మండలం గుం డ్రాంపల్లికి చెందిన యువకుడు సీమ నాగరాజు ఇండోనేషియా దేశానికి చెందిన రిజ్కి సన్‌డా సఫిట్రీ అనే అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. మండలంలోని గుండ్రాంపల్లిలో శుక్రవారం ఘనంగా పెళ్లి జరిగింది. గ్రామానికి చెందిన సీమ సాలయ్య కుమారుడు నాగరాజు కొన్నేళ్లుగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఇండోనేషియా దేశానికి చెందిన రిజ్కి సన్‌డా సఫిట్రీతో ఫోన్‌లో పరిచయమైనది. వారి పరిచయం ప్రేమగా మారింది. తన ప్రియురాలికి ఇక్కడ ఉద్యోగం కల్పిస్తే ఇక్కడే ఉంటూ ఉద్యోగం చేసుకుంటుందని భావించాడు. ఇండోనేషియా దేశ కరెన్సీ రూపాయి కంటే తక్కువగా ఉండటంతో అక్కడి కంటే ఎక్కువగా వేతనం వచ్చేలా హైదరాబాద్‌లో ఉద్యోగాన్ని నాగరాజు ఏర్పాటు చేశాడు. దీంతో ఇరువురు ఇక్కడే ఉద్యోగం చేస్తున్నారు. అనంతరం ఇరువురు పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుని కుటుంబసభ్యులకు తెలిపారు. మొదట సందేహించిన పెద్దలు కుమారుడి ఇష్టాన్ని కాదనలేక వారి వివాహానికి ఒప్పుకున్నారు. ఇండోనేషియా దేశానికి చెందిన హైదరాబాద్‌లోనే ఇండోనేషియాలో స్లావెంట్ హర్యాంటో, కోమ్‌సియాటున్‌ల ఏకైక కుమార్తె రిజ్కి సన్‌డా సఫిట్రీని హిందూ సంప్రదాయ పద్ధతిలో వేదమంత్రాల సాక్షిగా ఇరుకుటుంబాలు, బంధుమిత్రుల నడుమ గుండ్రాంపల్లిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో వివాహం చేసుకున్నారు. గ్రామస్థులుచ బంధుమిత్రులు నాగరాజు రిజ్కి సన్‌డా సఫిట్రీలకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

'ఉపాధి' సిబ్బందికి వేతనాలు ఇప్పించాలి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది

నల్లగొండ టౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బందికి మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాన్ని ఇప్పించాలని కోరుతూ ఉపాధిహామీకి చెందిన వివిధ యూనియన్ అధ్యక్షులు, జేఏసీ నాయకులు కోరారు. శుక్రవారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం సమర్పించారు. ఉపాధి హామీ పథకంలో పని చేసే సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే వేతనాలు ఇప్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు దాసరి రాజు, టెక్నికల్ అసిస్టెంట్ బాధ్యులు రమణ, యాదగిరి, ఈసీల అధ్యక్షులు రాంబాబు, ఈసం నాగరాజు, ఏపీవోల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గుంటుక వెంకటేశం, గోపాల్‌రెడ్డి, జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితురాలికి ఎమ్మెల్యే పరామర్శ

కేతేపల్లి: కేతేపల్లి మాజీ ఎంపీటీసీ మట్టి సునీత కుమార్తె సమత ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన ఆమెను శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ప్రమాద సంఘటన, గాయాల తీవ్రత, చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మంజుల, మాజీ ఎంపీటీసీ బి.సుందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్ ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కేతేపల్లి: కేతేపల్లికి చెందిన ఆడెపు శాంసన్ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. పేదరికంతో ఇబ్బందుల్లో ఉన్న శాంసన్ కుటుంబ సభ్యులకు స్థానికులు ఆదుకున్నారు. స్థానికుడైన చౌడోజు రమణాచారి 25 కిలోల బియ్యం, గీత కార్మిక సంఘం నాయకులు రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు.

'పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి'

నల్లగొండ టౌన్: రాష్ట్రంలో సమక్క - సారలమ్మ జాతర తర్వాత అతిపెద్దగా చేసే దురాజ్‌పల్లి లింగమంతుల జాతరను ప్రభుత్వం పండుగగా గుర్తించాలని యాదవ విద్యా హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజుయాదవ్ డిమాండ్ చేశారు.

కోడ్ కూసింది... ముసుగు పడింది...

మర్రిగూడ: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధికారులు మండల పరిధిలో ఉన్న వివిధ రాజకీయ నాయకుల విగ్రహాలకు పార్టీల దిమ్మెలకు ముసుగులో వేసే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు అధికారులు దిమ్మెలను మూసివేసే పనిలో ఉన్నారు.

ఐయుఎమ్‌ఎల్ పట్టణ అధ్యక్షుడిగా అబ్దుల్ ముఖీద్

రామగిరి: ఇండియన్ యూనియన్ ముస్లీం లీగ్ (ఐయుఎమ్ఎల్) నల్లగొండ పట్టణ అధ్యక్షుడిగా అబ్దుల్ ముఖీద్ ఎన్నికయ్యారు. శుక్రవారం ఆయన జిల్లా అధ్యక్షుడు షేక్ చాంద్‌పాషా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ పట్టణ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్యం కావాలి

శాలిగౌరారం: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే వామపక్షలు పార్టీలు ఐక్యం కావాలని ఎంసీపీఐయు కేంద్ర కమిటీ సభ్యుడు వరికుప్పల వెంకన్న అన్నారు. సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, విద్య, వైద్యం వ్యాపారంగా మారి నిరుద్యోగం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మాజీ సర్పంచ్ మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

శాలిగౌరారం: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పలంచ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య మృతిచెందాడు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రూ.55వేల ఆర్థిక సాయం చేశారు.

వైభవంగా వాసవీమాత ఆత్మార్పణ ఉత్సవం


చిట్యాల శివాలయంలో పూజలు చేస్తున్న మహిళలు

నార్కట్‌పల్లి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవీ కన్యకాపరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో నార్కట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. వాసవీ మాత ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకాలు చేశారు. మహిళలు మంగళహారతులు పట్టి భక్తితో కొలిచారు. అనంతరం భక్తుల విరాళాలతో అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో పాల్వాయి భాస్కర్‌రావు, ఇడుకుళ్ల భిక్షమయ్య, సల్లా వాసుదేవ్, మీలా సోమయ్య, రంగ కృ ష్ణయ్య, గంధం భాస్కర్, శేఖర్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● చిట్యాల పట్టణంలోని శివాలయంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాసభ మహి ళా విభాగం పట్టణ అధ్యక్షురాలు బెలిదె నర్మద, మాజీ జిల్లా అధ్యక్షురాలు పందిరి గీత, కోశాధికారి వనమా అరుంధతీ, ఇమ్మడి చంద్రకళ, బుద్ధ విమల, పోలా ధనలక్ష్మి, పందిరి అరుణ, బోనాల పద్మ పాల్గొన్నారు.

ప్రతిభా పోటీలతో సృజనాత్మకత

చిట్యాల, జనవరి31, (ఆంధ్రజ్యోతి): ప్రతిభాపోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని చిట్యాల జడ్పీ హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం పద్మజ అన్నారు. ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్(ఎఫ్‌పీఎస్‌టీ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చిట్యాల మండలంలోని విద్యార్థులకు సైన్స్‌లో మండలస్థాయి ప్రతిభా పరీక్ష నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిజికల్ సైన్స్‌లో ప్రతిభ మెరుగుపరుచుకుంటే మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో కె. శృతి, వడ్డేపల్లి మహాలక్ష్మి, పాలకూర అభినయశ్రీ ముందంజలో నిలిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జూలకంటి బిక్షంరెడ్డి, ఏశమల్ల నాగయ్య, కోణం శ్రీనివాస్, బి.లుకేందర్‌రెడ్డి, ప్రసన్న, వెంకటరమణ, రేణుక పాల్గొన్నారు.

మూతపడిన అంగన్‌వాడీ కేంద్రాలు

- టీచర్లు లేక తెరుచుకోని పాఠశాలలు



యరగండ్లపల్లిలో మూతపడిన అంగన్‌వాడీ కేంద్రం


మర్రిగూడ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు లేక కేంద్రా లు మూతపడ్డాయి. మండలంలోని కొండూర్ గ్రామపరిధిలోని పడమటితండా, కమ్మగూడెం, యరగండ్లపల్లి గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు మూడు నెలల నుంచి టీచర్లు లేక తాళాలు వేసి కనిపిస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లే లబ్ధిదారులకు పోషకాహారం, విద్యాబోధన అందక పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మూడు గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లు పదవీ విరమణ అయినందున ఇంత వరకు నూతన టీచర్లను నియమించలేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. తక్షణమే ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యశోదను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా అక్కడ టీచర్లు పదవీవిరమణ చేసినందున అక్కడ ఖాళీ ఏర్పండిందన్నారు. అక్కడ చిన్నారులకు నెలకు సరిపడా పోషకాహారం అందిస్తున్నామన్నారు. సీడీపీవోకు సమాచారం ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

ప్రణాళికతో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

నల్లగొండరూరల్, జనవరి 31: విద్యార్థులు ఆట పాటలతో పాటు ప్రణాళికతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డాక్టర్ ఎన్.వాణి అన్నారు. కేంద్రీయ విద్యాలయం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రీయ విద్యాలయం, నవోదయ విద్యాలయాల్లో నాణ్యమైన విద్య అందించడం వల్లే మిగతా పాఠశాలల కంటే ఉత్తమంగా ఉంటాయని అన్నారు. చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా సమయం కేటాయించాలని అన్నారు. అనంతరం రోడ్డు సేఫ్టీ సూత్రాలను పాటించాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, పారుల్, ఆంటోనీ, వందన, మౌర్య తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ నాయకులను విమర్శించే హక్కు లేదు'

నల్లగొండ టౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ మాజీ చైర్మన్ బు ర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులు మందడి సైదిరెడ్డి, బోనగిరి దేవేందర్‌కు లేదని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, ప ట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజులకు లేదని అన్నారు. శుక్రవారం మంత్రి వెంకట్‌రె డ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడా రు. మునిసిపల్ మాజీ చైర్మన్ సైదిరెడ్డిని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి డ్రై వ ర్‌గా మాత్రమే తెలుసునని ఎద్దేవా చేశారు. నల్లగొండలో జరిగిన అభివృద్ధి కానీ, ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి మంత్రి వెంకట్‌రెడ్డి వల్లేనని ఆయన స్ప ష్టం చేశారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు రేగట్టె లింగస్వామిగౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 72

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.144	230	260
సూర్యాపేట	రూ.130	200	230
నల్లగొండ	రూ.130	200	230

ఉష్ణోగ్రత గరిష్ఠం 30.5 । కనిష్ఠం 19.4

కేంద్ర బడ్జెట్‌పైనే.. ఆశలు

- మూసీ ప్రాజెక్టు, త్రిపుల్ఆర్‌కు నిధులొస్తాయనే నమ్మకం
- కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు మోక్షం దక్కేనా..?

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌పై ఉమ్మడి జిల్లా వాసులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కేంద్రం సహకరిస్తుందని, అందుకనుగుణంగా తాజా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఆశిస్తున్నారు. ప్రధానంగా రైల్వే, జాతీయరహదారుల ప్రాజెక్టులకు దండిగా నిధులొస్తాయని అంచనా వేస్తున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి లోక్‌సభ ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తోన్న కుందూరు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సైతం కీలకమైన ప్రాజెక్టులు, పనులకు నిధులకోసం కేంద్రానికి ఇప్పటికే ప్రతిపాదనలివ్వగా నిధులొస్తాయనే ఆశాభావంతో ఉన్నట్లు తెలిపారు.

(ఆంధ్రజ్యోతిప్రతినిధి-నల్లగొండ)

ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ప్రత్యేకించి భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో విస్తరించి, కాలుష్యకారకంగా మారిన మూసీనదిని ప్రక్షాళన చేసే ప్రాజెక్టుకు కేంద్రం ఆర్థికంగా మద్ధతునివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి నివేదించింది. నమామి గంగ తరహాలో ఈ పథకానికి కేంద్రం నిధులిస్తే ఉమ్మడి జిల్లాలో ఏడు నియోజకవర్గాలను ప్రభావితం చేసే మూసీ నది ప్రక్షాళన జరగడంతో మూసీ పరివాహకం పచ్చదనం సంతరించుకోనుంది.

నిధుల వరద వస్తుందనే అంచనా..

ఈ బడ్జెట్‌లో కీలకమైన జాతీయ రహదారులకు నిధులు కేటాయిస్తారని భావిస్తున్నారు. ఇప్పటికే లైన్ అలైన్‌మెంట్లు ఖరారైన రీజనల్ రింగ్‌రోడ్డుకు రూ.7104కోట్ల నిధులు ఇప్పటికే కేంద్రం మంజూరు చేయడంతో ఈ బడ్జెట్‌లో కేటాయింపులుంటాయని భావిస్తున్నారు. అదేవిధంగా మరో కీలక ప్రాజెక్టు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు లేన్లుగా విస్తరించే పనులకు సైతం ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయింపులుంటాయని చెబుతున్నారు. పలు ఇతర జాతీయ రహదారుల పెండింగ్ పనులకు ఈ బడ్జెట్‌లో నిధులు ఇస్తారని అంచనాతో ఉన్నారు.

కీలక రైల్వే ప్రాజెక్టులపై ఆశలు

హైదరాబాద్-విజయవాడ నడుమ ప్రయాణ సమయం తగ్గించేందుకు ర్యాపిడ్ రైల్‌ని ప్రవేశపెట్టే కీలక ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశముంది. అదేవిధంగా

మిగతా 6వ పేజీలో..



కేంద్రమంత్రి నిర్మల సీతారామన్





రాయిగిరిలోని యాదాద్రి రైల్వేస్టేషన్

పథకాలు, ప్రాజెక్టులకు నిధులిస్తారని ఆశిస్తున్నాం



నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించిన పలు పథకాలకు, ప్రాజెక్టులకు నిధులివ్వాలని కేంద్రమంత్రులకు ఇప్పటికే ప్రతిపాదనలు అందజేశాం. ఈ బడ్జెట్‌లో ఆ మేరకు నిధులిస్తారని ఆశిస్తున్నాం. చెన్నై, కృష్ణపట్నం, వైజాగ్ పోర్టులకు అనుసంధానమవడంతోపాటు, ఈ నియోజకవర్గంలో పరిశ్రమలు విస్తరించి ఉండడంతో ఈ నియోజకవర్గ పరిధిలో డ్రైపోర్టు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాం. నల్లగొండలో 200 పడకల ఈఎస్ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలనికోరాం. దామరచర్ల వద్ద రైల్వేస్టేషన్‌ని పునరుద్ధరించి రైళ్లు ఆపేలా చూడాలని సూచించాం. నాగార్జునసాగర్‌ను స్వదేశీదర్శన్ 2.0 కింద ఎంపిక చేసి రూ.100కోట్ల నిధులకు ప్రతిపాదనలు పంపాం. వాటికి అంగీకారం వస్తుందని భావిస్తున్నాం. జాతీయ ఆరోగ్యమిషన్ పథకం కింద నల్లగొండలో 400 పడకల ఆసుపత్రితోపాటు, దేవరకొండ, మిర్యాలగూడలలో వంద పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని కోరాం. జాతీయరహదారులు, రైల్వేలేన్లతోపాటు కేంద్రీయ, నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు విన్నవించాం. వీటన్నింటికీ నిధులు, వస్తాయనే ఆశాభావంతో ఉన్నాం.

కుందూరు రఘువీర్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ

మూసీ ప్రాజెక్టు, త్రిపుల్ఆర్‌కు కేటాయింపులు ఉంటాయని భావిస్తున్నాం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో వ్యయప్రయాసలతో చేపట్టిన మూసీ ప్రక్షాళన ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో కేంద్రం నిధులిస్తుందని భావిస్తున్నాం. ఇప్పటికే నిధులు మంజూరు చేసిన రీజనల్ రింగురోడ్డుకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులుంటాయి. అదేవిధంగా భువనగిరి-రాయిగిరి-జనగామ పుష్‌పుల్ రైలు మరిన్ని ట్రిప్పులు తిరిగేందుకు మేం చేసిన విజ్ఞప్తులను కేంద్రం అమోదిస్తుందని భావిస్తున్నాం. వీటితోపాటు జాతీయ రహదారులున్న చౌటుప్పల్, చిట్యాల, భువనగిరిలలో సబ్‌వేలు, ఫ్లైవర్‌బ్రిడ్జిలకు నిధులిస్తారని ఆశిస్తున్నాం. ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన కింద రాష్ట్రానికి ఇళ్లు మంజూరు చేయాలని కోరాం. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మేం చేసిన ప్రతిపాదనలకు సానుకూలంగా నిధులిస్తారని ఆశిస్తున్నాం.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎంపీ



ఎంఎంటీఎస్‌కు నిధుల గ్రహణం

యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ బహుదూరం ● ఏడేళ్లుగా నిరీక్షిస్తున్న భక్తులు

ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి రైల్వేస్టేషన్ వరకు ఎంఎంటీఎస్ (హైదరాబాద్ మల్టీ మోడల్ ట్రాన్స్ పోర్టు సిస్టం) సేవల కల్పనలో తీవ్ర జాప్యమవుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తుండడంతో, ఏడేళ్లుగా ఈ పనులు ముందుకు సాగడంలేదు. దీంతో యాదగిరీశుడి భక్తులకు ఎంఎంటీఎస్ బహుదూరంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఈసారి ఎంఎంటీఎస్ సేవల పొడిగింపు కోసం నిధులు మంజూరు చేస్తుందన్న ఆశాభావంతో భక్తులు, స్థానికులు ఉన్నారు.

(ఆంధ్రజ్యోతి-యాదాద్రి)

దేశంలోనే అద్భుతమైన ఆలయంగా.. అంతర్జాతీయ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధ పుణ్య క్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం కొత్తరూపు దిద్దుకుంది. దేశంలోని నారసింహ క్షేత్రాల్లో అత్యంత ప్రాశస్త్యమైన దివ్యక్షేత్రం సందర్శనకు దేశ, విదేశాలనుంచి నిత్యం పెద్ద సంఖ్యలో యాత్రీకులు వస్తుంటారు. హైదరాబాద్ నగరానికి ప్రపంచ, దేశ నలుమూలల నుంచి విమాన, రైల్వే, రోడ్డు ప్రయాణానికి మెరుగైన సౌకర్యాలున్నాయి. అయితే హైదరాబాద్ నగరానికి కేవలం 50 కి.మీ ల దూరంలోనే గల తిరుమల తిరుపతి స్థాయిలో అభివృద్ధి చెందుతున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మాత్రం ప్రజారవాణా సదుపాయాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే దాదాపు రూ.1200కోట్ల అంచనా వ్యయంతో.. దేశంలోనే అద్భుతమైన మానవ నిర్మాణమైన రాతి శిలా కట్టడంగా ఖ్యాతినొందిన యాదగిరిగుట్ట వరకు మెరుగైన ప్రయాణ సదుపాయాలు అభివృద్ధి చేయడానికి ఎంఎంటీఎస్ ఏర్పాటు చేయాలని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించింది.

2015-16లో కేంద్రం సానుకూలత

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2015-16లో కేంద్ర రైల్వేశాఖకు ప్రతిపాదనలు చేయడంతో కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. రాష్ట్ర ప్రభుత్వంతో జాయింట్ వెంచర్‌గా చేపట్టడానికి కేంద్ర అధికారవర్గాలు నిర్ణయించాయి. నిర్మాణ వ్యయంలో రెండు వంతులు రాష్ట్ర ప్రభుత్వం, ఒక వంతు కేంద్రం భరించే ప్రాతిపదికన 2016-17 ఆర్థిక సంవత్సరంలో యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ మార్గం మంజూరుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సర్వే, ఇతర అంచనా వ్యయాలను రూపొందించడానికి రూ.20కోట్లు కేంద్రం మంజూరు చేసింది. ఈమేరకు ఎంఎంటీఎస్ రెండోదశ పనులు పర్యవేక్షిస్తున్న రైల్వే వికాస్ నిగమ్ టెండర్లు కూడా పిలిచింది. ఇందుకోసం 2016-17లో రూ.330కోట్లతో ప్రతిపాదనలు సిద్ధంచేసింది. రెండోదశ విస్తరణ సమగ్ర అంచనా వ్యయానికి అప్పటి ప్రభుత్వం సూత్రపాయంగా అంగీకారం తెలిపింది. ఎంఎంటీఎస్ విస్తరణకయ్యే ఖర్చులో మూడింట రెండో వంతు వ్యయం భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే గత రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో విస్తరణ పనులను రైల్వేశాఖ పెండింగ్‌లో పెట్టింది. ఈ ప్రాజెక్టు పనులు మొత్తం కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని ఇటీవల కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రకటించారు. అయితే ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో పనులు ముందుకు సాగడంలేదు.

కేంద్ర మంత్రి ప్రకటనతో కదలిక

ఘట్‌కేసర్ నుంచి రాయిగిరి (యాదాద్రి) రైల్వేస్టేషన్ వరకు ఎంఎంటీఎస్ సేవలను పొడిగిస్తామని, ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తయిందని 2024 అక్టోబరులో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చర్లపల్లిలో నూతనంగా

మిగతా 6వ పేజీలో..



యాంత్రీకరణకు చేయూత

- సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యంత్రాలు, పరికరాలు
- ఆరేళ్ల విరామం తర్వాత ప్రభుత్వ పథకం పునరుద్ధరణ



వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వం చేయూతనివ్వనుంది. రైతులకు వ్యవసాయ యంత్రాలు, పరికరాలను 50 శాతం సబ్సిడీపై ఇచ్చేందుకు నిర్ణయించింది. ఇందకు సంబంధించిన పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఆరేళ్ల క్రితం నిలిచిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం తిరిగి మొదలు కానుంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-మోత్కూరు)

7

ధూప, దీప నైవేద్యం భారం

- అప్పులతో నెట్టుకొస్తున్న అర్చకులు
- భారంగా 765ఆలయాల నిర్వహణ



చారిత్రక ప్రాధాన్యం, దశాబ్దాల చరిత్ర కలిగిన దేవాలయాలకు పూర్వ వైభవం కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ధూప, దీప, నైవేద్య (డీడీఎన్) పథకం ప్రవేశపెట్టింది. నిత్య దేవుడి కోవెలలో జరిపే దీపం, నైవేద్యం సమర్పించే కైంకర్యాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే గౌరవ వేతనం సరైన సమయంలో అందక నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు కలుగుతున్నాయి.

(ఆంధ్రజ్యోతి-భువనగిరి అర్బన్)

12

మెరుగైన వైద్య సేవలు అందించాలి



కేతేపల్లిలో వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

కేతేపల్లి, జనవరి 31(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఇలాత్రిప్రపాఠి అన్నారు. మండలంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం కేతేపల్లిలో విస్తృతంగా ఆకస్మిక తనిఖీ చేశారు. ఉదయం 11.30 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో ప్రారంభించిన తనిఖీలు మధ్యాహ్నం 3గంటల వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆమె పీహెచ్‌సీ, అంగన్‌వాడీ కేంద్రం, జడ్పీ ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను తనిఖీ చేశారు. పీహెచ్‌సీ తనిఖీ సందర్భంగా ఆసుపత్రిలో మూలకు పడిన ఆపరేషన్ థియేటర్, ఆసుపత్రి సిబ్బంది హాజరు, ఫైలేరియా, కుష్టు వ్యాధిగ్రస్తులు, గర్భిణులు, బాలింతలు, మందుల నిల్వలు, ఇన్‌పేషెంట్, అవుట్ పేషెంట్ తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె ఆసుపత్రి వైద్యులు కొండ్ర అర్చన, దివ్యతో మాట్లాడుతూ ఆసుపత్రికి రోజువారీగా వచ్చే రోగులు, వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.

సీరియస్ కేసులనే రెఫర్ చేయాలి

సీరియస్ కేసులు, ఇతర సమస్యాత్మక కేసులను మాత్రమే ఏరియా ఆసుపత్రి, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రెఫర్ చేయాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. గర్భిణులు, బాలింతలు పాలకూర, బెల్లం వంటి పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సమస్యలను వైద్యాధికారి అర్చన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో సోలార్ వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే ఆసుపత్రికి వచ్చే దారిని బాగుచేయించాల్సిందిగా అక్కడే ఉన్న ఎంపీడీవోకు సూచించారు. అనంతరం స్థానికంగా ఉన్న అంగన్‌వాడి కేంద్రానికి వెళ్లి అక్కడి చిన్నారులకు చాక్లెట్‌లు పంపిణీ చేశారు. ఆ తర్వాత స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అదే పాఠశాలలోని ఓ తరగతి గదికి వెళ్ళిన కలెక్టర్ వారిని వివిధ ప్రశ్నలు అడిగి వారి పఠనాసక్తి, విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. అక్కడ నుం చి మండలంలోని చెరుకుపల్లి గ్రామ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి వెళ్లి వంట గదిని, వంట సరుకులు, వంటలను పరిశీలించారు. పాఠశాల విద్యార్థినిలకు అందుతున్న సౌకర్యాలపై పాఠశాల ప్రత్యేక అధికారి వసంతను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థినిలు కోతుల బెడదతో పడుతున్న ఇబ్బందులు, మిషన్ భగీరథ నీరు అందకపోవడం, డ్రైనేజీ సమస్యలను ఈ సందర్భంగా పాఠశాల ఎస్‌వో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా కోతుల నివారణకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే మిషన్ భగీరథ నీటి నిల్వకు సంపు ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించి ఇవ్వాలని ఎంపీడీవో బి.శీరనివాసరావును ఆదేశించారు. అనంతరం 9వ తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ కాసేపు ఉపాధ్యాయురాలిగా వ్యవహరించి బాలికలకు విద్యాబుద్ధులు చెప్పారు. కలెక్టర్ వెంట కేతేపల్లి తహసీల్దార్ ఎన్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, డీటీ సత్తార్, కస్తూర్బా గాంధీ విద్యాలయ ఎస్‌వో వసంత, కేతేపల్లి జడ్పీ హెచ్‌ఎం నర్సిరెడ్డి ఉన్నారు.

మంచినీటి ఎద్దడి నివారణపై చర్యలు తీసుకోవాలి

మర్రిగూడ: వేసవి కాలం ప్రారంభమవుతున్నందున అధికారులు సమన్వయంతో గ్రామంలో ఉన్న సాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శుక్రవారం మర్రిగూడ ఎంపీడీవో సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కలిసి మిషన్ భగీరథ నీరు ఇంటింటికి సరఫరా అవుతుందా లేదా అనేది ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలన్నారు. కాన్ఫరెన్స్‌లో ఎంపీడీవో మున్నయ్య, ఎంపీవో రవి కుమార్ పాల్గొన్నారు.

భూ నిర్వాసితులందరికీ పరిహారం అందజేస్తాం

● ఆర్డీవో రమణారెడ్డి ● నక్కలగండి, మోత్యతండా నిర్వాసితులకు పరిహారం చెక్కుల పంపిణీ

దేవరకొండ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎల్‌బీసీ, డిండి, నక్కలగండి ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న భూనిర్వాసితులందరికీ ప్రభుత్వం పరిహారం అందజేస్తుందని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో నక్కలగండి రిజర్వాయర్‌లో ఇళ్లు, భూములు కోల్పోతున్న నక్కలగండి, మోత్యతండా భూనిర్వాసితులకు రూ.5.97 కోట్ల విలువజేసే చెక్కులను భూనిర్వాసితులకు పంపిణీ చేశారు. దీంతో నక్కలగండి, మోత్యతండా నిర్వాసితులందరికీ పరిహారం, పునరావాసం ప్రక్రియ పూర్తవుతుందన్నారు. భూనిర్వాసితులకు చింతపల్లి మండలం నసర్లపల్లిలో 10 ఎకరాలలో పునరావాసం కల్పిస్తామన్నారు. సమావేశంలో ఏఎమ్మార్పీ, ఎస్ఎల్‌బీసీ, నీటిపారుదలశాఖ ఈఈ సత్యనారాయణ, డీఈ చక్రపాణి, అధికారులు పాల్గొన్నారు.

వారం రోజుల్లోనే గ్రామాన్ని ఖాళీ చేయాలి

మర్రిగూడ, (ఆంధ్రజ్యోతి): డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మండలంలోని చర్లగూడ రిజర్వాయర్‌లో పనుల నిమిత్తం ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం బాధితులు వారం రోజుల్లోనే గ్రామం ఖాళీ చేసి వెళ్లాలని ఇరిగేషన్ అధికారులు సూచించడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టుకు అతి సమీపంలో ఉన్నటువంటి నర్సిరెడ్డిగూడెం ముంపునకు గురవుతున్నందున ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి బాధితులకు పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పించేందుకు సర్వే చేయడం జరిగింది. బాధితులైన వారికి ఆర్ అండ్ఆర్ ప్యాకేజీ, భూనష్టపరిహారం అందించడం జరిగిందన్నారు. పునరావాసం కోసం 289మంది బాధితులుగా గుర్తించి చింతపల్లి మండలంలోని సాయిబాబా ఆలయం వెనుకాల 250మంది బాధితులకు మాత్రమే ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారని, మిగతా 39మంది అర్హులైన వారికి ఇంటి స్థలానికి సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేయలేదని, మాకు పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించకుండా అధికారు లు గ్రామం నుంచి వెళ్లిపోవాలంటూ చెప్పుతున్నారని, మాకు పునరావాసం కల్పించేంత వరకు గ్రామాన్ని వదిలిపెట్టేది లేదని బాధితులు వెల్లడిస్తున్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న అధికారి

బాధ్యతగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలి

● ఎస్పీ శరత్ చంద్ర పవార్



పదోన్నతులు పొందిన వారికి అభినందనలు తెలుపుతున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ క్రైం, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : పదోన్నతి పొందిన వారు క్రమశిక్షణతోపాటు బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న 10 మంది హెడ్ కానిస్టేబుళ్ల నుంచి ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన వారికి స్టార్‌లకు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని బాధితులకు సరైన న్యాయం అందించే విధంగా పని చేయాలన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, పోలీస్ శాఖ గౌరవాన్ని పెంపొందించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. హెచ్‌సీ నుంచి ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన వారిలో సురేందర్‌రెడ్డి, బి.సోమయ్య, కె.శ్రీనివాస్‌రెడ్డి, బొల్లెద్దు వెంకటయ్య, ఐ.రమేష్‌కుమార్, పి.వెంకటేశ్వర్లు, కె.చంద్రమౌళి, ఎన్.వెంకటనారాయణ, కె.గురునాథం ఉన్నారు. కార్యక్ర మంలో పోలీస్ సంఘం అధ్యక్షుడు జయరాజు, సిబ్బంది ఉన్నారు. అనంతరం ఎస్ఐగా పని చేస్తూ పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ వెంకటయ్యను ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం తన కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో 41 ఏళ్ల పాటు సేవలందించడం అభినందనీయమన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో శేష జీవితాన్ని కుటుంబంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది ఉన్నారు.

ఏకాగ్రతతోనే రోడ్డు ప్రమాదాల నివారణ



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంవీఐ వీరాస్వామి

మిర్యాలగూడ, జనవరి 31(ఆంధ్రజ్యోతి): ఏకాగ్రతతో వాహనాలను నడిపితే ప్రమాదాలను నివారించవచ్చునని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. వీరాస్వామి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం స్థానిక లారీ అసోసియేషన్ భవన్‌లో లారీ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వేగంగా ప్రయాణించడం కన్నా క్షేమంగా గమ్యస్థానం చేరడమే ముఖ్యమని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపకూడదని, చట్టరీత్యా నేరమని కూడా చెప్పారు. డ్రైవర్లు రోడ్డు పైనే దృష్టి సారించి గమ్యస్థానం చేరేవరకు ఏకాగ్రతతో వాహనాన్ని నడపాలని సూచించారు. సుదీర్ఘకాలంగా డ్రైవర్‌గా పనిచేస్తున్నప్పటికీ రెప్పపాటు ఏమరు పాటు తీవ్రనష్టాన్ని కలుగజేసే అవకాశం ఉందన్నారు. డ్రైవింగ్‌లో సీనియారిటీ కన్నా అనుక్షణం అప్రమత్తతే సురక్షితంగా గమ్యాన్ని చేరుస్తుందన్నారు. భారీ వాహనాలను దాటేప్పుడు మూలమలుపులవద్ద నిదానంగా వెళ్లాలని సూచించారు. రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా డ్రైవర్లు కుటుంబ సభ్యులతో సంతోషకరమైన జీవితం గడపవచ్చునని అన్నారు. కార్యక్రమంలో టూటౌన్ సీఐ నాగార్జున, రూరల్ ఎస్ఐ లోకేశ్, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, చాంద్‌పాష, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, ఆర్‌టీఏ సిబ్బంది హరి, గోపిరెడ్డి, సుధా కర్, 250 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

మిల్లు విస్తరణ పనులు నిలిపివేయాలి



ఉట్లపల్లి గ్రామసభలో పాల్గొన్న ప్రజలు

మిర్యాలగూడ రూరల్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో ప్రస్తుత రైస్ మిల్లు ఆధునికీకరణ, విస్తరణ పనులు నిలిపివేయాలని శుక్రవారం గ్రామసభలో గ్రామస్థులు తీర్మానించారు. ప్రస్తుతం చిన్నగా మిల్లును విస్తరించడంతో పంట పొలాలకు ప్రజలకు విఘాతం కలిగేలా కాలుష్య కారకంగా రకాలుగా ప్రజలు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్థులు పేర్కొన్నారు. మిల్లు యాజమాన్యం అన్ని వర్గాల నాయకులకు డబ్బులు పంపిణీ చేశారని ఆరోపణలు రావడంతో గ్రామసభ ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ప్రజల ముందు నిజాలు వెల్లడించాలని యాజమాన్యాన్ని గ్రామస్థులు నిలదీశారు. గ్రామస్థుల, కాలుష్య నియంత్రణ మండలి అధికారుల సమక్షంలో నిజనిర్ధారణ చేసిన అనంతరం మిల్లు నిర్మాణం చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తక్కెళ్లపల్లి శ్రీనివాస్, నాయ కులు కొణకంచి చంద్ర శేఖర్, అడ్వకేట్ మన్నెం మనోహర్‌రెడ్డి, తూడిరమణరెడ్డి పాల్గొన్నారు.

తొలి దశలో గుర్తిస్తే కుష్ఠును నిర్మూలించవచ్చు



విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సత్యనారాయణరెడ్డి

దామరచర్ల, జనవరి 31(ఆంధ్రజ్యోతి): కుష్ఠును తొలి దశలోనే గుర్తిస్తే చికిత్స అందించి నిర్మూలించవచ్చని డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ గిరిజన బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు కుష్ఠు వ్యాధి నిర్మూలనపై ఆయన అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి మైకో బ్యాక్టీరియం లెప్రె అనే బ్యాక్టీరియా సోకడం వల్ల వస్తుందన్నారు. వ్యాధి సోకిన వారు దగ్గరలోనే ఆరోగ్య కేంద్రానికి వెళ్తే ఉచితంగా పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ స్వరూప, వైస్ ప్రిన్సిపాల్ అరుణ, సిబ్బంది వరమ్మ, మహేందర్‌రెడ్డి, వెంకన్న, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

జోరుగా ఇసుక అక్రమ దందా

● నెల రోజులుగా ఓపెన్ కాని బుకింగ్ సైట్ ● ఒక్కో ట్రాక్టర్‌కు రూ.6వేల వరకు విక్రయం ● సన్న ఇసుకకు రూ.10 నుంచి రూ.12వేలు వసూలు

(కొండమల్లేపల్లి -ఆంధ్రజ్యోతి)

మండలంలో జోరుగా ఇసుక దందా నడుస్తోంది. ఇసుక బుకింగ్ ఆన్‌లైన్ సైట్ పని చేయకపోవడంతో అక్రమ రవాణాదారులు అనుకూలంగా మలుచుకున్నారు. దేవరకొండ డివిజన్ పరిధిలోని తాటికోల్, ముదిగొండ, మైనంపల్లి వాగుల నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఇందుకు ప్రజాప్రతినిధులు, అధికారుల అండ దండలు పుష్కలంగా ఉండడంతో అక్రమరవాణా జరుగుతోందని వినికిడి. ప్రభుత్వం అనుమతించిన గొట్టిముక్కల వాగు రిచ్‌లో ఇసుక లేకపోవడంతో దీంతో ఆన్‌లైన్ దాదాపు నెల రోజుల నుంచి నిలిపివేశారు. దీంతో ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్ కాకపోవడంతో ఇసుక రాకపోవడంతో నిర్మాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే అదునుగా భావించిన ఇసుక అక్రమ రవాణాదారులు ఒక్కో ట్రాక్టర్‌కు దాదాపు రూ.5 నుంచి 6 వేల వరకు వసూ లు చేస్తున్నారు. అలాగే దుబార ఇసుక(సన్న ఇసుక) ఒక్కో ట్రాక్టర్‌కు రూ.10 నుంచి రూ.12వేల వరకు విక్రయిస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఇసుక రాకపోవడంతో నిర్మాణదారులు చేసేది లేక మధ్యవర్తులను ఆశ్ర యించి అధిక డబ్బులు చెల్లించి ఇసుక రవాణా చేయించుకుంటున్నారు. దీంతో దాదాపు రోజుకు ఒక కొండమల్లేపల్లి మండల కేంద్రానికి దాదాపుగా 20 నుంచి 30 ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. నియోజకవర్గం మొత్తంలో ఎన్ని ట్రాక్టర్లు తరలిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది.



కొండమల్లేపల్లిలో నిల్వ ఉంచిన ఇసుక

లైట్లు లేకుండానే ట్రాక్టర్లు

అక్రమంగా ట్రాక్టర్లో ఇసుకను తరలించే రవాణాదారులు తెల్లవారుజామున 4 గంటల సమయంలో దేవరకొండ నుంచి కొండమల్లేపల్లికి అక్రమ ఇసుక రవాణా తరలించే క్రమంలో చోరీ విషయం బయటకు వస్తుందని, ట్రాక్టర్లకు లైట్లు ఆపి అతి వేగంతో వచ్చే క్రమంలో ఉదయం సమయంలో వాకింగ్ చేసే వ్యక్తులు లైట్లు లేకుండా లైన్లుగా వచ్చే ట్రాక్టర్లను చూసి భయాందోళనకు గురవుతున్నారు. ఈ అతివేగంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా దేవరకొండ పోలీస్‌స్టేషన్ ముందు నుంచే కొండమల్లేపల్లికి వస్తున్న అధి కారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా దారులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, నిర్మాణ దారులు కోరుతున్నారు. లేదంటే ప్రభుత్వ ఆదాయానికి గండి పడడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

ఏ ప్రమాదం జరుగుతుందోనని భయమేస్తుంది



అక్రమంగా ఇసుకను తరలించే వ్యాపారులు దేవర కొండ నుంచి కొండమల్లేపల్లికి వచ్చే ఇసుక ట్రాక్టర్లు తెల్లవారుజామున 4 గంటల ప్రాం తం లో లైట్లు వేసు కోకుండానే అధిక వేగంతో ప్రయా ణిస్తున్నారు. దీంతో ఉదయం వేళ రోడ్డుకు నడక దారిన వెళ్లాలంటే ఎలాంటి ప్రమాదం జరు గుతుందోనని భయమేస్తుంది.

-బొడ్డుపల్లి శంకర్, కొండమల్లేపల్లి

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటాం, అక్రమ రవాణా విషయాన్ని కొండమల్లేపల్లి పోలీసుల దృష్టికి తీసుకెళ్లి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటాం.

- అన్వర్ హుస్సేన్, తహసీల్దార్, కొండమల్లేపల్లి

3న కబడ్డీ పోటీలు

పెద్దవూర, జనవరి 31(ఆంధ్రజ్యోతి): పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్- యువ తేజం కార్యక్రమంలో భాగంగా ఈనెల 3న మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో లేదా నాగార్జునసాగర్ బీసీ హాస్టల్‌లో మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు ఎస్ఐ వీరబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులను డివిజన్ స్థాయికి, అ క్కడ ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 2లోపు తమ టీమ్ సభ్యుల వివరాలను పెద్దవూర పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

● తిరుమలగిరి(సాగర్) (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 3న మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు ఎస్ఐ వీరశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులను డివిజన్, జిల్లా స్థాయికి ఎంపిక చేయను న్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 2లోపు తమ టీమ్ సభ్యుల పేర్లను స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

దేవరకొండ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్మికులు కార్యాలయంలో కార్మికులు శుక్రవారం మున్సిపల్ ఏఈ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్మికులకు 9 నెలల ఏరియర్స్ చెల్లించాలని, సబ్బులు, బట్టలు, చెప్పులు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఫిబ్రవరి 6 నుంచి సమ్మెబాట పడుతామని, చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు పొట్ట తారమ్మ, బాషిపాక యేసు, రాజేష్, ఏసోబు, సక్రునాయక్, విజయలక్ష్మీ, వెంకటయ్య, సతీష్, శ్రీను, ధనమ్మ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు



ప్రిన్సిపాల్ రఘుపతిని సన్మానించి జ్ఞాపిక అందిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. స్థానిక కొమ్మేపల్లి గిరిజన గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యేకుల రఘుపతి ఉద్యోగ విర మణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రఘుపతి 34 ఏళ్లుగా వివిధ హోదాల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల వ్యక్తిగతగా ఉన్నతస్థాయికి చేరుకోవడానికి తోడ్పాటు అందజేస్తున్నారని అన్నారు. గొప్ప ఉపాధ్యాయుడు కేవలం సబ్జెక్టులను బోధించడమేకాదు విద్యార్థుల భవిష్యత్‌ను నిర్మించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. 36 ఏళ్లుగా విద్యాభివృద్ధికి కృషి చేసిన యేకుల రఘుపతి దంపతులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్ర మంలో డాక్టర్ వేణుధర్‌రెడ్డి, గురుకుల ఆర్‌సీవో బలరాం నాయక్, సిరాజ్‌ఖాన్, లోకసాని శ్రీధర్‌రెడ్డి, చింతపల్లి సుభాష్ గౌడ్‌తోపాటు రఘుపతి కుటుం బ సభ్యులు, బంధువులు పాల్గొని పూలమాల, శాలువాలతో సన్మానించారు.

పౌర హక్కులపై అవగాహన ఉండాలి

వేములపల్లి, అడవిదేవులపల్లి, జనవరి 31(ఆంధ్రజ్యోతి): పౌర హక్కులపై అవగాహన ఉండా లని అడవిదేవులపల్లి ఎస్ఐ శేఖర్, వేములపల్లి ఏఎస్ఐ నరసింహారావు సూచించారు. వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం, అడవి దేవులపల్లి మండలం ముల్కచర్ల గ్రామ ఎస్సీ కాలనీల్లో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ గ్రామాల్లో కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. వేములపల్లిలో ఆర్ఐ స్పందన పేరపాక మౌనిక, సతీష్, అడవి దేవులపల్లిలో ఆర్ఐ శ్యామ్‌కుమార్, వెంకటాచారి, శ్రీనివాస్, రాజయ్య, అంజనేయులు, జాను పాల్గొన్నారు.



అడవిదేవుపల్లి : ముల్కచర్లలో మాట్లాడుతున్న ఎస్ఐ శేఖర్

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

'పది'లో నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి

అంజయ్య, ఎంఈవో, చింతపల్లి



మండలంలో పదోతరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత కోసం తగిన ప్రణాళిక తయారు చేసినట్లు మండల విద్యాధికారి అంజయ్య తెలిపారు. ఇందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

(చింతపల్లి, -ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి: మండలంలో ప్రభుత్వ పాఠశాలలు ఎన్ని ?

ఎంఈవో: 41 ప్రాథమిక పాఠశాలలు, 7 జడ్పీ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్ ఉంది.

ఆంధ్రజ్యోతి: పదో తరగతి వార్షిక పరీక్షకు ఎంత మంది విద్యార్థులు హాజరవుతున్నారు. నూరు శాతం ఉత్తీర్ణతకు ఏం చర్యలు తీసుకుంటున్నారు

ఎంఈవో: 420 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరు కానున్నారు. నూరుశాతం ఉత్తీర్ణత కోసం ఉదయం, సాయంత్రం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లిస్తున్నారా?

ఎంఈవో: డిసెంబర్ వరకు చెల్లించాం విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు రోజు విడిచి రోజు రాగి జావ అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి :విద్యార్థుల హాజరు ఏ విధంగా నమోదు చేస్తున్నారు

ఎంఈవో: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ ఎక్కువ చూపించకుండా ప్రభుత్వం ఫేస్ రికగ్నైజింగ్ యాప్‌లో విద్యార్థుల హాజరు నమోదు చేస్తున్నాం. అవకతవకలు జరిగే వీలు లేదు.

ఆంధ్రజ్యోతి: మెరుగైనఫలితాల కోసం ఏం చర్యలు తీసుకుంటున్నారు ?

ఎంఈవో: గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్ అందిస్తున్నాం. వెనుకబడిన విద్యార్థుల జాబితాను సిద్ధం చేసి వారికి అన్ని సబ్జెక్టుల్లో ఆసక్తి పెంచుటకు పునశ్చరణ తరగతులు ఏర్పాటు చేశాం. వారిలో దాగి ఉన్న ప్రతిభ వెలికి తీసి మండల వ్యాప్తంగా నూరు శాతంపొందేందుకు తగిన ప్రణాళిక తయారు చేశాం.

టీజీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

అడవిదేవులపల్లి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం(టీజీ యూఎస్) జిల్లా క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంఈవో వరలక్ష్మీ సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర కృష్ణకాంత్ నాయక్‌తో కలిసి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించాలన్నారు. కార్యక్రమంలో ఆంగోతు నాగానాయక్, కుర్ర శ్రీనునాయక్, విద్యాచందర్ నాయక్, లోక్యనాయక్, విజయ లక్ష్మి, సూర్యకాంతం, శ్రీనయ్య, శ్రీనివాస్, అనిరొద్దిన్, రాజ్యలక్ష్మి అరుణ, మునే శ్వరి, శ్రీశైలం పాల్గొన్నారు.

పల్లె రహదారులకు మోక్షమెప్పుడో?

● చింతపల్లి మండలంలో అధ్వానంగా రహదారులు
● ఇబ్బందులుపడుతున్న ప్రయాణికులు

(చింతపల్లి,-ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాలకు బీటీ రహదారుల నిర్మాణ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా గొడకొండ్ల నుంచి తిరుగండ్లపల్లి పోలేపల్లి రాంనగర్, ఉమ్మాపురం నుంచి సాయిరెడ్డి గూడెం, రాయినిగూడెం, బట్లుగూడెం, వింజమూరు, కుర్మపల్లి నుంచి ఎం. మల్లేపల్లికి అక్కడి నుంచి తక్కళ్లపల్లి వరకు తదితర గ్రామాలకు నేటి బీటీ రహదారులు ఏర్పాటు చేయలేదు. కొన్ని గ్రామాలకు కంకర రోడ్డు ఏర్పాటు చేయపోవడంతో వాహన దారులు అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా రహదారికి ఇరువైపులా కంపచెట్లు దట్టంగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనం కనిపించని పరిస్థితి నెలకొంది. ఇక వర్షం కురిసినప్పుడు వాహనదారులు, పాదచారులు ప్రయాణం సాగించలేక నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో రహదారి వెంట కనీసం విద్యుత్తు సౌకర్యం లేక పోవడంతో ఏదైనా పనిపై బయటకి వెళ్లినప్పుడు స్వగ్రామానికి చేరుకునేందుకు ఆయా గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు.

ఆటోలో ప్రయాణమే దిక్కు

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు బీటీ రహదారి నిర్మించకపోవడంతో ఆర్టీసీ బస్సులు రావడం లేదు. దీంతో ప్రజలు తమ అవసరాల కోసం ఆటోలో ప్రయాణించాల్సిన పరిస్థితి నెల కొంటుంది. ఆటోలో సుమారుగా 15 మందికి పైగా ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణం కొనసాగిస్తున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిక పంపాం

మండలంలోని గ్రామాల్లో బీటీ రహదారులుగా మార్చడానికి ఉన్నతాధికారులకు నివేదికపంపాం. ఉమ్మాపురం, పోలేపల్లిరాంనగర్, రాయినిగూడెం, ఎం.మల్లేపల్లి నుంచి కుర్మపల్లి, తదితర గ్రామాలను పరిశీలించి రోడ్డు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. - జీవన్ సింగ్ పీఆర్ డీఈఈ(చింతపల్లి)



కంకర తేలిన ఉమ్మాపురం- ఎం.మల్లేపల్లి రోడ్డు

గుంతలమయంగా మారింది



గొడుకొండ్ల నుంచి పోలేపల్లి రాంనగర్ గ్రామానికి నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డు పూర్తిగా కోతకు గురై కంకర తేలి గుంతలమ యంగా మారింది. రాత్రి వేళలో ఈ రహదారి బైక్ ప్రమాదాల బారిన పడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలి.

- కాసోజు చిన్న బ్రహ్మాచారి(పోలేపల్లిరాంనగర్)

విష పురుగుల సంచారంతో భయం



నిత్యం మాల్‌కి మా గ్రామం నుంచి బైక్‌పై వస్తుంటాం, సాయిరెడ్డిగూడెం గ్రామశివారు నుంచి 3 కిలోమీటర్ల దూరంలో బీటీ రహదారి పైకి రావాల్సిన పరిస్థితి ఉంటుంది. రోడ్డుకు ఇరువైపులా పొలాలు ఉండటంతో విష పురుగుల సంచారం అధికంగా ఉంది. చీకటి పడితే అడుగు తీసి బయట పెట్టాలంటే భయమవుతుంది. విద్యుత్తు సౌకర్యం లేదు. ఎప్పుడు ఏం ప్రమాదం చోటు చేసుకుంటుందోనని నిత్యం ఇబ్బందులతో ప్రయాణం చేస్తున్నాం.

-కుంచరాపు క్రాంతిరెడ్డి, ఎండీ మల్లేపల్లి

ప్రసవాల సంఖ్య పెంచాలి : డీఎంహెచ్‌వో



సమీక్షా సమావేశం పాల్గొన్న డీఎంహెచ్‌వో

హాలియా, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): హాలియా పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య పెంచాలని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. స్థానిక పీహెచ్‌సీలో శుక్రవారం వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ సిబ్బంది పనితీరు, ప్రధాన కార్యాలయంలో అందిస్తున్న సేవలను పర్యవేక్షించడంలో మెడికల్ ఆఫీసర్ మరింత అప్ర మత్తంగా, బాధ్యతగా ఉండాలని హెచ్చరించారు. సిబ్బంది మొత్తం సమయ పాలన పాటించాలని కోరారు. పీహెచ్‌సీలో అత్యవసర, జనరల్ మందులను ఉంచాలని ఫార్మసిస్టును ఆదేశించారు. కార్యక్ర మంలో మెడికల్ ఆఫీసర్ రామకృష్ణ, సీహెచ్‌వో తావునాయక్, పీహెచ్ఎన్ టార్చుమేరీ, సూపర్‌వైజర్స్ వెంకటేశ్వర్లు, తబిత, ఫీల్డ్ సిబ్బంది, సైదులు, దయాసాగర్, జావిద్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధులు పెంచాలి

వేములపల్లి, జనవరి 31(ఆంధ్రజ్యోతి): కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి అధికంగా నిధులు కేటాయించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పాల్వాయి రాంరెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. జనాభాలో నేటికి 70శాతానికి పైగా జనాభా వ్యవసాయరంగం మీదనే ఆధారపడుతున్నప్పటికీ బడ్జెట్‌లో మాత్రం ఆ రంగానికి నిధులు నామమాత్రంగా కేటాయిస్తున్నారని ఆయన అన్నారు. కంది, వేరుశెనగ, మిర్చి, పత్తి, మొక్కజొన్న, చిరుధాన్యాలకు ధరలు దారుణంగా పడిపోయి రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారని, కేంద్రం ఇచ్చే మద్దతు ధరను ప్రస్తుతం పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా ప్రకటించాలని ఆయన కేంద్రాన్ని కోరారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్తున్న పాలకులు అటుగా చర్యలు చేపట్టకపోవడంతో రైతుల అప్పులు మాత్రం రెండింతలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్న విషయాన్ని గుర్తించకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శులు పాదూరి శశిధర్‌రెడ్డి, రొండి శ్రీనివాస్, నాయకులు పుట్టల సైదులు, వడ్డెగాని సైదులు, విష్ణు, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, లతీఫ్ పాల్గొన్నారు.

వాసవీ మాతకు పూజలు

చింతపల్లి, జనవరి 31(ఆంధ్రజ్యోతి): వాసవీ కన్యాకపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్స వాన్ని మండలంలోని వెంకటేశ్వర నగర్ శివాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించుకున్నారు. సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయ ఛైర్మన్ పూరె లక్ష్మణ్, ఆర్యవైశ్య పట్టణాధ్యక్షుడు వాస శ్రీనివాస్, ఉప్పల రమేష్, బండారు పాండరయ్య, సీతా రాములు, పాండే, తదితరులు పాల్గొన్నారు.